
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 244 విశాఖపట్నం, 13 జూలై 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## బూత్ కమిటీలే బీజేపీకి పునాది

### కార్యకర్తలు కు అండగా బీజేపీ
### అరకు పార్లమెంట్ బీజేపీ ఇంఛార్జి కొత్తపల్లి గీత



**పాడేరు/అరకు, (విశాఖ సమాచారమ్):** భారతీయ జనతా పార్టీకి బూత్ కమిటీ లే పునాది అని ప్రతీ బూత్ కార్యకర్తలు కు బీజేపీ అండగా ఉంటుందని బీజేపీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీమతి కొత్తపల్లి గీత అన్నారు,బుధవారం అరవేలి అసెంబ్లీ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు తో అరకువెలి వి రిసార్ట్స్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సుపరిపాలన అందిస్తున్నారని, జాతీయ స్థాయిలో అత్యధిక కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని దేశంలో అట్టడుగు వర్గాలు కు బీజేపీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలో అత్యధిక పార్లమెంటు స్థానాల్లో ఉంది నేడు నరేంద్ర మోడీ ప్రధానిగా 9 ఏళ్ల సుపరిపాలన దిశగా నేడు దేశంలో అన్ని బూత్ స్థాయిలో బీజేపీ కమలం గుర్తు చేరాలనే బూత్ కమిటీలు

## మునిగిపోయే ఓడల్లా ఇంజనీరింగ్ కళాశాలలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలు నడపలేక మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. అతిపెద్ద విద్యాసంస్థగా పేరుపొందిన పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కూడా మూసివేస్తున్నట్లు యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసింది. మరో రెండేళ్లలో మూడవ, నాల్గవ సంవత్సరం విద్యార్థుల చదువు పూర్తయితే అనంతరం పైడా ఇంజనీరింగ్ కళాశాల కొనసాగదని, రెండు సంవత్సరాలుగా కొత్త అడ్మిషన్లు తీసుకోవడం లేదని సిబ్బంది తెలియజేశారు.

చట్టవిరుద్ధంగా ఈ కళాశాల విద్యార్థుల నుండి విపరీతంగా డొనేషన్లు కూడా వసూలు చేసింది. అలా వసూలు చేసిన డొనేషన్లతో నిర్మించిన భవనాలు, ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో రిజిస్టర్ అయిన భూములు ఇకపై ప్రైవేటు వినియోగంలోకి వెళ్లిపోతాయి. ఇలా కోటాను కోట్లు విలువైన ఆస్థులు, భవనాలు కూడాబెట్టుకున్నప్పటికీ యాజమాన్యం దరిద్రపు ఆలోచనా విధానం కొనసాగుతూనే ఉంది.

ఆర్థిక సమస్యల కారణంగా చదువుకొనసాగించలేని విద్యార్థుల నుండి వారి సర్టిఫికేట్లు ఇవ్వడం కోసం చదవని రోజులకు కూడా ఫీజు చెల్లించాలని, వారి సర్టిఫికేట్లు తమ వద్ద కస్టడీలో ఉన్నందుకు కస్టోడియన్ ఫీజు చెల్లించాలని, జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయానికి కూడా (మిగతా 2లో)

## పెండింగ్ ట్రయల్ కేసులను సమీక్షించి నేరస్థులకు శిక్షలు పడేలా చూడండి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలోని పెండింగ్ ట్రైల్ కేసులను రివ్యూ చేయడం జరిగింది. దీనిలో భాగంగా డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు కు ప్రత్యేకమైన శ్రద్ధతో పర్యవేక్షించవలసిన కేసుల్లో పురోగతిని విశ్లేషించి వారికి మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, నేరం నిరూపణ అయ్యేవిధంగా దర్యాప్తు అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. ఈ సమీక్ష లో ఎస్పీ మురళీకృష్ణ ప్రతి అధికారికి ముందుగా అప్పగించిన 10 కేసుల చొప్పున సుమారు 438 కేసులను సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. వీటితోపాటు ప్రతి అధికారి ముఖ్యమైన మరో 10 కేసులు చొప్పున సుమారు 450 కేసులను క్రొత్తగా గుర్తించామని ఆదేశాలు ఇచ్చారు. వీటితోపాటు జిల్లాలోని పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు కూడా రివ్యూ చేసి ప్రత్యేకమైన టీమ్స్‌ను ఏర్పాటు (మిగతా 2లో)

## అసైన్డ్ లాండ్స్ పై రైతులకు పూర్తి హక్కులు: ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు




**తాడేపల్లి, (విశాఖ సమాచారమ్) :** ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన బుధవారం ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం భేటీ అయింది. ఈ సందర్భంగా కేబి నెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మూడున్నర గంటల పాటు సాగిన కేబినెట్ భేటీలో 55 అంశాలపై చర్చించారు. జగనన్న విదేశీ విద్యా పథకంతో పాటు వివిధ పథకాలను చేపట్టనున్నారు. జులైలో చేపట్టబోయే సంక్షేమ పథకాలు 18న జగనన్న తోడు నిధుల జమ, 20న సీఆర్డీఏ, ఆర్-5 జోన్ లలో ఇళ్ల నిర్మాణ పనుల ప్రారంభం, 26న సున్నా వడ్డీకే డ్వాక్రా మహిళలకు డబ్బు జమ, 28న జగనన్న విదేశీ విద్యా పథకం చేపట్టనున్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అసైన్డ్ (మిగతా 2లో)

## శ్రీ స్వామి వివేకానంద సంస్థలో కంటి వైద్య శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శంకర్ ఫౌండేషన్ కంటే ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో, ఆంధ్ర రాష్ట్రంలో అందత్వ నివారణ లక్ష్యంగా రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత కంటి శాస్త్ర చికిత్స శిబిరం వన్ టౌన్ నందున్న శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ నందు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొని పేషంట్లను తనిఖీ చేసి, ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, 20 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వివేకానంద సంస్థ వారే దగ్గరుండి, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ద్వారా ఆపరేషన్ చేయించడం (మిగతా 2లో)

## ఉక్రెయిన్‌క్షిపణ దాడిలో రష్యా లెఫ్టినెంట్ జనరల్ మృతి



ఉక్రెయిన్ దళాలు రష్యాను గట్టిదెబ్బ కొట్టాయి. ఆ దేశ లెఫ్టినెంట్ జనరల్ స్థాయి అధికారిని మట్టుబెట్టాయి. ఇందుకోసం యూకే సరఫరా చేసిన 'స్ట్రామ్ షాడో' క్షిపణిని ఉపయోగించాయి. బెర్డియాన్స్క్ నగరంలో రాత్రివేళ జరిగిన దాడిలో లెఫ్టినెంట్ జనరల్ ఒలేగ్ యూరివిచ్ త్సోకోవ్ మరణించారు. ఈ విషయాన్ని మేరియుపోల్ మేయర్ టెలిగ్రామ్ చానెల్ కూడా ధ్రువీకరించింది. రష్యా ఆక్రమిత ప్రాంతంలోని దున హోటల్‌లో రష్యా సైనిక నాయకత్వంలోని కీలక కమాండర్లు ఉంటున్నారు. ఈ దాడిలో హోటల్ మొత్తం పూర్తిగా నేలమట్టమైంది. ఈ భవనానికి అత్యంత సమీపంలోనే యాంటీ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థ ఉన్నా.. ఈ దాడి జరగడం విశేషం.

ఈ దాడికి యూకే అందించిన స్ట్రామ్ షాడో క్షిపణిని వాడినట్లు సమాచారం. కుప్పకూలిన హోటల్ వద్ద పెద్ద ఎత్తున అంబులెన్స్‌లు, భారీ పరికరాలతో కూడిన వాహనాలు వచ్చి శకలాలను తొలగిస్తున్నట్లు కీవ్ పత్రికలు పేర్కొన్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో రష్యాకు చెందిన 20వ కంబైన్డ్ ఆర్మీ సర్వీసులోని 144 మోటరైజ్డ్ రైఫిల్ (మిగతా 2లో)

## శిష్టకరణాలు, కళింగ వైశ్యులకు ఓబీసీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శిష్టకరణాలు, కళింగ వైశ్యులు, సింగి కులస్థులకు ఓబీసీ హోదా కల్పించేందుకు కేంద్రప్రభుత్వంతో చర్చించి ఫలితం లభించేలా కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం ఈ మూడుకులములకు సంబంధించిన ప్రతినిధులతో ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈనెల 20వ తేదీ నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని, వాటిలో ఈ కులములకు ఓబీసీ హోదా కల్పించేందుకు ప్రస్తావిస్తానని, వారి సమస్యను న్యాయమైనదిగా తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

## జగనన్న పాలన ఓ నూతన అధ్యాయం : ముత్తంశెట్టి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం లో పలు ప్రాంతాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మంచి చేయాలని పాదయాత్ర లో ఇచ్చిన మాటకు కట్టుబడి గెలిచాక నవరత్నాలు తో పాటు చాలా సంక్షేమ పథకాలు పెట్టి వాటిని ఎలాంటి మధ్య వర్తిత్వం లేకుండా ప్రజలకు నేరుగా అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూసి పాలనలో నూతన విప్లవానికి మార్పు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. ఇంకా సంతృప్తి చెందక నేడు జగనన్న సురక్ష అనే కార్యక్రమం కి రూపకల్పన చేసి అర్హత ఉన్న ఆ ఒక్క శాతం లబ్ధిదారులు కూడా పథకాలు అందకుండా ఉండకూడదని ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాలంటీర్లు అధికారులను సచివాలయం సిబ్బంది ని నేరుగా మీ వద్దకే పంపి మీ సమస్యలను గుర్తించి 11 రకాల సర్టిఫికేట్ లు అందివ్వడం జరుగుతుంది అన్నారు .

కార్యక్రమంలో భాగంగా ఆనందపురం మండలం కనుమాం పంచాయతీ లో 182 మంది లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికేట్ లు అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వార్డు సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు పాల్గొన్నారు.



## ఆరు దళిత కుటుంబాలపై గ్రామ బహిష్కరణ.. పది మందిపై కేసు నమోదు



పూర్వం రోజుల్లో పల్లెల్లో గ్రామస్థుల మధ్య తలెత్తే వివాదాలు, న్యాయ పరమైన తగువులు వారి కుల పెద్దలు విచారించి అందరికీ తీర్పులు చెప్పేవారు. ఆయా గ్రామాల్లో బలం ఉన్న వ్యక్తులదే రాజ్యమన్నట్లు ఉండేది. దీంతో పక్షపాతంతో కొన్ని సందర్భాల్లో పెద్దలు ఇచ్చే తీర్పులు వివాదాస్పదంగా మారుతుండేవి. ఒకవేళ ఎవరైనా పెద్ద మనుషుల మాటను కాదంటే వారికి విధించే శిక్ష ఏమంటే.. వారింటికి ఎవ్వరూ పనికి వెళ్లకుండా, మాట్లాడకుండా చేసేవారు. కనీసం వారితో ఎవ్వరూ మాట్లాడకుండా, పాలు కూడా పోయకుండా ఉండేవారు. ఇలాంటి కట్టుబాట్లతో సామాన్యులు తీవ్ర వివక్షతకు గురికావటం సాధారణంగా మారిపోయేది. ఇప్పటికీ పలు గ్రామాల్లో ఇలాంటి వివక్షలు, గ్రామ బహిష్కరణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం మిద్దెవారిపాలెంలో చోటు చేసుకుంది. దళితులు తమ భూముల్లో చెరువు తవ్వకం నిలిపివేయాలని కొందరు నాయకులు అడ్డుకోగా వారి మాట లెక్క చేయలేదని ఆరు దళిత కుటుంబాలను గ్రామస్థులు వెలి వేశారు. వారికి కనీసం ఊర్లో నిత్యావసర వస్తువులు అలాగే పాలు కూడా అమ్మకూడదంటూ కుల పెద్దలు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం గ్రామంలోని ఆ కుటుంబాలతో ఎవరూ మాట్లాడం లేదు. చెరువులు త్రవ్వకం, అంబేద్కర్ విగ్రహం నెలకొల్పిన విషయంలో.. మా మీద కొందరు గ్రామస్థులు కక్షతో వెలివేసారంటూ మహిళలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రతి చిన్న విషయానికి తమని చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి బాధితులు పోలీస్‌లకు ఫిర్యాదు చేయడంతో గ్రామానికి చేరుకున్న నర్సాపురం డీఎస్పీ రవి మనోహరాచారి 10 మందిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గ్రామస్థులతో చర్చించి మళ్లీ ఎటువంటి గొడవలు జరగకుండా గ్రామస్థులతో కలిపి శాంతి కమిటీ వేశారు. ఇదిలా ఉండగా ఇదే జిల్లాలోని పాలకొడేరు మండలం గరగపర్రు గ్రామంలో గతంలో వెలివేసిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం స్రృష్టించింది. దీనిపై కేసులు నమోదయ్యాయి. బాధితులకు పూర్తి న్యాయం జరగలేదని ఇప్పటికి ఉద్యమాలు జరుగుతున్నాయి. ఇక ఆచంట నియోజకవర్గంలో ఇప్పటికీ ఒక బీసీ సామాజిక వర్గం వారు తమ గ్రామాలలో కుల సంఘాలు చెప్పిందే వేదం.. వారి మాటకు ఎదురు చెబితే కుల బహిష్కరణ, గ్రామంలో వెలి వేయడం లాంటివి జరుగుతాయని భావిస్తున్నారు. ఇలాంటి ఘటనలు కూడా తరుచూ జరుగుతూనే ఉన్నాయి. అయితే చాలామంది కుల సంఘాలని ఎదురించి పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోతున్నారు. కొందరు వారి తీర్పును వ్యతిరేకించి పోలీసులకు ఫిర్యాదు చేసినా రాజకీయ ఒత్తిడితో రాజీ కుదుర్చుకుంటున్నారు.

## విశాఖ ఉక్కు భద్రత అధిపతి డి.రాంప్రసాద్‌కి ఘన పౌర సన్మానం



అగనంపూడి :సి డబ్ల్యూ సి లో అగనంపూడి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అగనంపూడి నివాసి దువ్వాడ రామప్రసాద్ కి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వర్క్స్ ప్రాజెక్ట్ రోడ్ సేఫ్టీ మైన్సు మొత్తం సేఫ్టీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కి హెచ్వోడి గా నియమించినందుకు పౌరసన్మానం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా దువ్వాడ రామప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో 1988 లో మానేజ్మెంట్ ట్రైనీ గా జాయిన్ అయ్యి అంచె లంచెలుగా ఎదిగి 2015 లోనే జనరల్ మేనేజర్ గా ప్రమోట్ అయ్యి ఒక్క ప్రాజెక్ట్ డివిజన్ సేఫ్టీ హెడ్ గా ఉంటూ ఈనాడు విశాఖ స్టీల్ లో ఉన్న మొత్తం అన్ని డివిజన్ లకు సేఫ్టీ అధిపతి గా జనరల్ మేనేజర్ సేఫ్టీ మరియు హెడ్ అఫ్ సేఫ్టీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్,గా పదవీ భాద్యతలు తీసుకున్నా ను డిపార్ట్మెంట్ వ్యవస్థ లో చొరవ తీసుకొని మొత్తం కర్మాగారం భద్రత కోసం తీసుకో వలసిన మార్పు చేర్పులకు నాంది పలికి, డిపార్ట్మెంట్ సహఉద్యోగుల సమిష్టి సహకా రంతో కర్మాగారంలో చేస్తున్న కార్మికులు కాంట్రాక్ట్ కార్మికుల భద్రత నిబంధనలు అమలు చేస్తూ కర్మాగార పురోభివృద్ధికి సహ కరించాలని పిలుపునిచ్చారు. ఏ డి సి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ దువ్వాడ రామప్రసాద్ అందరి మనిషిగ గత అగనంపూడి కామ్యూనిటి వెల్ఫేర్ ప్రెసిడెంట్, గా ఉంటూ కూడా అగనంపూడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ కార్యక్రమలు తో ఎనలేని కృషి చేశారు 2006వ సంవత్సరంలో ఎలక్ట్రికల్ లో డాక్టరేట్ గా 2020 లో సర్టిఫైడ్ ఇండిపెండెంట్ డైరెక్టర్గా ప్రశంసలు పొందారు ఆయన విధి నిర్వహణలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు

అనంతరం ఫి నైన్ ఎనర్జీ యువన్షి ఎంటర్ప్రైజెస్ విశాఖపట్నం ప్రొప్రైటర్ జి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోలార్ పవర్ అవగాహన కార్యక్రమము లో ముఖ్య అతిథి

దువ్వాడ రామప్రసాద్ సోలార్ పవర్ వినియోగం సబ్సిడీ లోన్స్ విధానంపై ప్రసంగించితిరి. అగనంపూడి సి డబ్ల్యూ సి కార్యదర్శి కరణం పైడ్రాజు సభా అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తమ్మిన చైతన్య టిడిపి నాయకులు అలమండ శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు మోటూరి వెంకటరమణ ఉక్కు ఏఐటియుసి నాయకులు సాయిన సన్యాసిరావు ఐఎన్టి యుసి నాయకులు విందుల నారాయణరావు సీఐటీయూ నాయకులు ఆడారి వెంకటకృష్ణ ఈపీఎస్ కన్వీనర్ విందుల వరహాలు లైన్స్ క్లబ్ ప్రతినిధి ఎం మస్తానరెడ్డి సి డబ్ల్యూ సి ప్రతినిధి జనపరెడ్డి నర్సింగరావు శ్రీ సత్య సాయి భజన మండలి ప్రతినిధులు బివి సుబ్బారావు జాజుల మోహన్రావు సోలార్ ప్యానల్ ప్రతినిధి బి రాము ప్రజా సంఘల నాయకులు విందుల మోహన్రావు దొడ్డిదేముడు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పంచాంగం

గురువారం 13-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : బ. ఏకాదశి రా. 07.54
నక్షత్రం : కృత్తిక రా. 10.56
వర్జ్యం : ఉ. 11.04 ల 12.40

## యూపిఎస్సి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యూపిఎస్సి నిర్వహించనున్న కంబైన్డ్ మెడికల్ పరీక్షకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. బుధవారం పరీక్ష నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులుతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంబైన్డ్ మెడికల్ పరీక్ష ఈ నెల 16వ తేదీ ఉదయం 9.30 నుండి 11.30గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. జిల్లా నుండి 892 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అంతటా 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకొనేలా సరిపోయే ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, జివియంసి, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ, మెడికల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో అరుదైన చికిత్స



కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడకు చెందిన 55 సంవత్సరాల ఇక వ్యక్తి వెన్నునొప్పి తో బాధపడుతూ మెడికవర్ హాస్పిటల్స్ కి రావడం జరిగింది. అతన్ని పరీక్షించి, కావాల్సిన పరీక్షలు బ్లడ్ టెస్ట్స్ , బోన్ మారో పరీక్షలు వంటివి నిర్వహించడం జరిగింది.అందులో అతనికి మైలోమ అనే రక్త క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారించడం జరిగింది.

డాక్టర్ మురళీధర్ - కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ గారు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి అనగానే ముందు మనం భయపడటం సహజం, కానీ సరైన సమయంలో మనం చికిత్స అందిస్తే మనం వారికి పునర్జన్మని అందించినవాళ్ళం అవుతాం. సాధారణంగా ఇటువంటి క్యాన్సర్లలో రక్తం సమస్యలో పడితే దాని ప్రభావం శరీరంపై అనేక రకాలుగా ఉంటుంది. అయితే రక్తకణాల వ్యాధుల నుంచి క్యాన్సర్ల దాకా రక్తకణ సంబంధ సమస్యలకు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషం మంచి పరిష్కారం చూపిస్తోంది. రక్తానికి సంబంధించిన సమస్యలు రెండు రకాలు. రక్తంలో వచ్చే క్యాన్సర్లు, క్యాన్సర్ కాని వ్యాధులు. రక్తంలోని ఎర్ర రక్తకణాలు హిమోగ్లోబిన్‌ను కలిగివుండి ఆక్సిజన్ సరఫరాలో కీలకమైనవి. తెల్లరక్తకణాలు ఇన్‌ఫెక్షన్లతో పోరాడడానికి, ప్లేట్‌లెట్ కణాలు రక్తం గడ్డ కట్టడానికి ఉపయోగపడుతాయి. ఈ కణాలన్నీ బోన్ మ్యారో లేదా ఎముక మజ్జలో ఉత్పత్తి అవుతాయి.బోన్ మ్యారో ఫెయిల్యూర్ అయినప్పుడు అన్ని రక్తకణాలూ ప్రభావితమవుతాయి.బ్లడ్ క్యాన్సర్లు మూడు రకాలు. ల్యుకేమియా, లింఫోమా, మైలోమా. మొదటి రెండు పిల్లలు, పెద్దలకు వస్తే, మైలోమా పెద్దవాళ్లలోనే ఎక్కువగా కనిపిస్తుంది.

లోపం ఉన్న బోన్ మ్యారో నుంచి కణాల ఉత్పత్తిలో తేడాలు వస్తాయి. బిఎంటి చేసేటప్పుడు ముందు హై డోస్ కీమోథెరపీ ద్వారా బోన్‌మ్యారోని డ్యామేజి చేస్తారు. తరువాత స్టెమ్ సెల్స్ ఎక్కిస్తారు. ఇవి ఆరోగ్యకరమైన రక్తాన్ని తయారుచేస్తాయి. ఈ రక్తం రెండు మూడు వారాల్లో తయారవుతుంది. ఈ ప్రక్రియ కోసం ఐసియులో పెట్టి, మానిటర్ చేయాల్సి ఉంటుంది. రక్తం ఎక్కించినట్టుగానే మూలకణాలను ఇస్తారు. ఆటోలోగస్ బిఎంటి పేషెంట్ బోన్ మ్యారోనే వాడుతారు అని అన్నారు.

చాలామంది కిడ్నీ, లివర్ లాగా బోన్ మ్యారో అంటే ఎముక తీసుకుంటారని భయపడుతారు. కాని కేవలం మూలకణాలను రక్తం నుంచి తీసుకుంటారు. మిగిలిన కణాలు తిరిగి డోనర్‌కే వెళ్లిపోతాయి. మెషిన్ కేవలం మూలకణాలను మాత్రమే సేకరిస్తుంది. ఈ మూల కణాలు కూడా కొన్ని రోజుల్లోనే వాళ్లలో మళ్లీ తయారైపోతాయి. ఎటువంటి ఇబ్బందులూ రావు. ఇచ్చిన వాళ్లు నార్మల్‌గానే ఉంటారు.

బిఎంటికి రక్తం గ్రూప్ మ్యాచ్ కావాలనుకుంటారు. కాని అవసరం లేదు. హెచ్ఎల్ఏ జన్యువు మ్యాచ్ కావాలి.

బిఎంటి సర్జరీ కాదు. మూలకణాలను ఎక్కడి నుంచి ఎక్కించినా బోన్‌మ్యారోకే వెళ్తాయి. ఎముక కోసి, దానిలోపలికి పంపిస్తారని అనుకోవద్దు. రక్తం ఎక్కించినట్టుగా మూలకణాలను కూడా ఎక్కిస్తారు. ట్రాన్స్‌ఫ్యూజ్ చేశాక అవి బోన్‌మ్యారోకు వెళ్తాయి అని అన్నారు.

సెంటర్ హెడ్ సిద్ధారెడ్డి గారు మాట్లాడుతూ సరైన సమయంలో వారు రావడం, సరైన చికిత్స అందించడం వల్ల ఈరోజు మనం ఈ పేషెంట్ ప్రాణాలని కాపాడగలిగాం. అత్యాధునిక సదుపాయాలు, పరికరాలు మరియు అనుభవజ్ఞులైన డాక్టర్స్ కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ లో మాత్రమే ఇటువంటివి సాధ్యం అని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్ -కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ , క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి గారు సెంటర్ హెడ్ సిద్ధారెడ్డి గారు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ రవి సంతోష్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎండి,సిఈవో హత్యకేసులో మాజీ ఉద్యోగులే హంతకులు



బెంగళూరుకు చెందిన ఓ కంపెనీ ఎండీ, సీఈవోను హత్య చేసిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఆ కంపెనీని వీడి కొత్త కంపెనీ పెట్టిన మాజీ ఉద్యోగులే ఈ హత్య చేసినట్లు తేలింది. తమ కొత్త కంపెనీ కస్టమర్లను, ఉద్యోగులను లాక్కొంటున్నారనే అక్కసుతోనే వారిని చంపినట్లు అంగీకరించారు. హంతకుల్లో ఒకడు.. హత్య అనంతరం ఇన్‌స్టాలో పోస్టులు చేయడం గమనార్హం. నగరంలోని అమృతహళ్లి పంపా లేఅవుట్లోని 'ఎయిర్ ఆన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్' సీఈఓ వినుకుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఫణీంద్ర సుబ్రహ్మణ్య మంగళవారం సాయంత్రం హత్యకు గురయ్యారు. ఈ కేసును పోలీసులు ఛేదించారు. నిందితులను శబరీష్, వినయ్‌రెడ్డి, సంతోష్‌గా గుర్తించారు. నిందితులంతా ఎయిర్ ఆన్‌లో మాజీ ఉద్యోగులు కావడం గమనార్హం.

మృతులు ఫణీంద్ర, వినుకుమార్‌ల కంపెనీ ఇంటర్నెట్ సేవలు అందిస్తుంది. ఆ కంపెనీలోనే నిందితులు గతంలో పనిచేశారు. ఆ తర్వాత వారు సదరు కంపెనీకి రాజీనామా చేసి సొంతంగా మరో సంస్థను ఏర్పాటు చేసుకొన్నారు. నిందితుల్లో శబరీష్ తన పేరును జాక్ ఫిలిక్స్‌గా చెప్పుకొనేవాడు. శబరీష్ కొత్త కంపెనీలోని పలు లోపాలపై ఫణీంద్ర మాట్లాడేవాడు. దీంతో పాటు వారి కస్టమర్లను, ఉద్యోగులను లాక్కొనేందుకు యత్నించాడని ఫణీంద్రపై కక్ష పెంచుకొన్నాడు శబరీష్. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో పెద్ద కత్తి తీసుకొని ఫణీంద్రను అతడి కంపెనీలోనే హత్య చేశాడు. అరుపులు వినిపించడంతో వినుకుమార్ అక్కడికి చేరుకొన్నాడు. దీంతో శబరీష్ అతడిపై కూడా దాడి చేసి హతమార్చాడు. ఈ హత్యతో సంబంధం ఉన్న మరో ఇద్దరు ఉద్యోగులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

..జాక్ ఫిలిక్స్ సామాజిక మాధ్యమాల్లో తనను తాను కన్నడ ర్యాపర్‌గా చెప్పుకొన్నాడు. అతడికి దాదాపు 16 వేల మంది ఫాలోవర్లున్నారు. ఈ జంట హత్యల తర్వాత ఇన్‌స్టాలో పోస్టులు చేయడంలో బిజీగా గడిపాడు. హత్యల్లో తన ప్రమేయంపై వచ్చిన టీవీ వార్త స్క్రీన్ షాట్‌ను కూడా పోస్టు చేశాడు. ఈ హత్యకు ముందు కూడా "ఈ ప్రపంచం మొత్తం మోసగాళ్లు, కపట పొగడ్తలు చేసేవారితో నిండిపోయింది. నేను ఈ భూమిపై వారిని శిక్షిస్తాను. మంచి వారిని ఎప్పుడూ ఏమీచేయను" అని పేర్కొన్నాడు. దీంతో ఈ పోస్టులు వైరల్‌గా మారుతున్నాయి.

## హిమాచల్ వరదలు.. వరుడు ఒకచోట.. వధువు ఇంకోచోట.. ఆన్‌లైన్‌లో వివాహం!



ఎడతెరిపి లేని వర్షాలు.. ఆకస్మిక వరదలు.. ఉప్పొంగుతున్న నదులు.. విరిగిపడుతున్న కొండ చరియలు.. కొట్టుకుపోయిన రోడ్లు.. కూలిపోయిన ఇళ్లు.. కొన్ని రోజులుగా ఉత్తరాదిలో నెలకొన్న పరిస్థితి ఇది. జన జీవనం స్తంభించిపోయింది.

ఈ ప్రకృతి విపత్తు.. హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్కటి అవుదామనుకున్న వధూవరులకు పెద్ద చిక్కే తెచ్చిపెట్టింది. ఈనెల 10న షిమ్లాలోని కొట్‌గఢ్‌కు చెందిన వరుడు ఆశిశ్ సిన్హా.. భుంటార్‌లోని కుల్లుకు చెందిన శివానీ ఠాకూర్ పెళ్లి జరగాల్సి ఉంది. అయితే భారీ వర్షాలతో వధూవరులు పెళ్లి మండపానికి చేరుకోలేని పరిస్థితులు ఎదురయ్యాయి.

ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. వివాహ వేడుకను ఆన్‌లైన్‌లో జరిపించాలని నిర్ణయించాయి. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెళ్లి చేశాయి. ఈ ఆన్‌లైన్ పెళ్లిలో మాజీ ఎమ్మెల్యే రాకేశ్ సింగ్ కూడా పాల్గొనడం గమనార్హం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెళ్లి ఆగిపోకుండా, బంధువులందరినీ పిలిపించి రిస్క్ చేయకుండా వేడుక నిర్వహించడంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## (మొదటి పేజీ తరువాయిలు)

### బూత్ కమిటీలే బీజేపీకి పునాది

నేడు వేయడంతో బీజేపీ అట్టడుగు స్థాయి లో కార్యకర్తలు ను తయారు చేస్తూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ గెలుపే ధ్యేయంగా బీజేపీ బూత్ కార్యకర్తలు పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు, అరకు పార్లమెంట్ లో తను పార్టీ అభివృద్ధి కార్యకర్తలు కు అండగా ఉండి అందరికి అభివృద్ధి అందించే దిశగా పనిచేస్తానని ఆమె కార్యకర్తలు కు హామీ ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీజేపీ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి అనేక సంక్షేమ కార్యక్రమాలు కు అత్యధిక నిధులు ఇస్తున్నారని అరకు జిల్లా లో జాతీయ రహదార్లు,పాడేరు లో మెడికల్ కళాశాల, ఏకలవ్య పాఠశాలలు,త్రాగునీరు కోసమే జలజీవన్ మిషన్ ద్వారా మారుమూల ప్రాంతాల్లో త్రాగునీరు అందిస్తున్నారు అని గిరిజన ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా మారుమూల ప్రాంతాల్లో రోడ్లు వేయడం జరిగింది అని బీజేపీ తోనే అభివృద్ధి అని ఆయన తెలిపారు, కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ మధుకర్ జి ,బీజేపీ జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు కె వి వి సత్యనారాయణ రెడ్డి ,అరకువెలి అసెంబ్లీ కన్వీనర్ బిసాయి ధర్మ రాజు,పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణా రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా రాఘవేంద్రరావు, బీజేపీ ఎస్సి మోర్చా అరకు జిల్లా ఇంచార్జి కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక ,బీజేపీ కేంద్ర కాఫీ బోర్డు డైరెక్టర్ జైతే ప్రభాకర్, బీజేపీ అరుకువెలి మండల అధ్యక్షుడు స్వాభి రామచందర్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మినుముల గోపాల పాత్రుడు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండబాబు,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందోలి ఉమామహేష్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు మత్యకొండబాబు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి 6 ఆరు మండలాల అధ్యక్షులు ,కార్యదర్శులు,బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు హాజరయ్యారు.

### మునిగిపోయే ఓడల్లా ఇంజనీరింగ్ కళాశాలలు

చదవని రోజులకు ఫీజు, దానిపై జరిమానా కూడా చెల్లించాలని లెక్కలు చెప్పి లక్షలలో ఫీజు చెల్లించాలని విద్యార్థులను నిర్బంధిస్తున్నారు. వాస్తవానికి ఇంజనీరింగ్ కళాశాలలకు విద్యార్థుల పదవ తరగతి సర్టిఫికేట్లు పెట్టుకోవలసిన అవసరం లేదు. తీసుకోకూడదు అని కూడా చట్టం చెబుతోంది. ఏఐసీటీఈ ఈ విషయంలో ప్రజానీకానికి పూర్తి స్పష్టత కలిగిస్తూ 2018 ఏప్రిల్ 21వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదే విషయం ఏప్రిల్ 22వ తేదీ అన్ని పత్రికలలోనూ ప్రముఖంగా ప్రచురించింది. అయినా కూడా ఇంజనీరింగ్ కళాశాలల సేవకులుగా ప్రకటించుకున్న యజమానులు సర్టిఫికేట్లు తీసుకోవడంతో పాటు వివిధ రకాలుగా విద్యార్థులను దోపిడీ చేస్తూనే ఉన్నారు. ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి సహస్రబుధే ఒక హ్యాండ్ బుక్ ద్వారా ఇంజనీరింగ్ కళాశాలల ప్రవర్తన నియమావళిని విడుదల చేసి విద్యార్థులు తమ స్వేచ్ఛ ప్రకారం చదువు మానుకోవచ్చని, దానిని ఆపే అధికారం ఇంజనీరింగ్ కళాశాలలకు లేదని, విద్యార్థుల సర్టిఫికేట్లు ఏ కళాశాలలో నిర్బంధంలో ఉంచబడి ఉంటాయో వారు చాలా పెద్ద నేరం చేస్తున్నట్లుగా చట్టం చెబుతోందని ప్రకటించారు. ఎన్నికోట్లు ఉన్నప్పటికీ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు తమ దోపిడీ, దుర్బుద్ధి యథేచ్ఛగా కొనసాగిస్తూనే ఉన్నాయి.

నగరంలో ప్రముఖ వ్యక్తిగా చలామణి అవుతున్న పైడా కళాశాలల యజమాని (ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్) నగరంలోనే అతిపెద్ద కోటీశ్వరుల జాబితాలో ఉన్నారు. పై పెచ్చు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన కొణిజేటి రోశయ్యకు ఈయన స్వయానా అల్లుడు కూడా. విద్యార్థుల నుండి లభించిన ఫిర్యాదును నిర్ధారించేందుకు, కళాశాల తరపున వివరణ కోరేందుకు విశాఖ సమాచారమ్ ప్రతినిధి కృష్ణప్రసాద్‌ను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన కలవలేదు. ఈ విషయంపై విద్యార్థి నేరుగా నగర పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తానని తెలియజేశారు.

### పెండింగ్ ట్రయల్ కేసులను సమీక్షించి నేరస్థులకు శిక్షలు పడేలా చూడండి

చేయడం ద్వారా ఎన్.బి.డబ్ల్యులను క్లియర్ చేసే విధంగా సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. కోర్టులో ఉన్న కేసులపై ఎప్పటికీ అప్పుడు ఉన్నతాధికారులు సమీక్షించి తగు సూచనలు సలహాలు ఇస్తున్నట్లు తెలియచేసినారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీలు బి. విజయభాస్కర్, పి. సత్యనారాయణరావు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ ఎస్. లక్ష్మణమూర్తి జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

### అసైన్డ్ లాండ్స్ పై రైతులకు పూర్తి హక్కులు: ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

ల్యాండ్స్ ఉన్న రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. అసైన్డ్ ల్యాండ్స్ పొందిన లబ్ధిదారులు భూమిని పొందిన 20 ఏళ్ల తర్వాత పూర్తి హక్కులు అనుభవించేలా కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఇతర రైతుల మాదిరిగా వారికి క్రయ, విక్రయాలపై పూర్తి హక్కులు ఇచ్చింది. మొత్తం 63,191.84 ఎకరాల అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయి. లంక భూముల విషయంలో 66,111 మందికి పూర్తి హక్కులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఒరిజినల్ అసైనీలకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఒరిజినల్ అసైనీలు కాలం చేస్తే వారి వారసులకు ఇది వర్తిస్తుంది.

గ్రామాల్లో కులవృత్తులు చేసుకునే వారికి ఇచ్చిన ఇనామ్ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. దీంతో 1.13 లక్షల మంది బీసీలకు ప్రయోజనం చేకూరనుంది. 1966 రెవెన్యూ గ్రామాల్లో ఎస్సీలకు శ్మశాన వాటికల ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దేవాదాయ శాఖ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచుతోంది. అర్చకులకు తీపి కబురు చెప్పింది. వారికి రిటైర్మెంట్ లేకుండా చట్ట సవరణకు ఆమోదం తెలిపింది.

విశాఖ భూముల అక్రమాలపై సిట్ రిపోర్టుకు ఆమోదం తెలిపింది. జులైలో చేపట్టే సంక్షేమ పథకాలకు, ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణానికి, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం అమలుకు, ఎస్ఐపీబీ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. టోఫెల్ పరీక్షల కోసం విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు ప్రముఖ విద్యా సంస్థ ఈటీఎస్ తో ఒప్పందానికి చేసుకోనుంది. కర్నూలులో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ కు 247 పోస్టులు మంజూరు చేసింది. వర్సిటీలో శాశ్వత అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచింది.

### శ్రీ స్వామి వివేకానంద సంస్థలో కంటి వైద్య శిబిరం

జరుగుతుంది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లు అందరికీ వివేకానంద సంస్థ వారు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్బుద్ అహ్మద్, వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు, డి.సత్తిబాబు, సి.హెచ్. ముత్యాల రావు, పి.అప్పలకొండ, పైడ్రాజు, మరియు మహిళా సభ్యులు శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది అరుణ్ కుమార్, సత్యవతి, అశ్విని కుమార్, ఎస్.నాగేష్, సత్యా, తన్వి పాల్గొన్నారు.

### ఉక్రెయిన్‌క్షిపణ దాడిలో రష్యా లెఫ్టినెంట్ జనరల్ మృతి

డివిజన్‌కు కమాండర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో లుహాన్స్కపై ఉక్రెయిన్ శతఘ్ని దాడిలో ఆయన గాయపడ్డారు. ఆ తర్వాత ఆయన్ను లెఫ్టినెంట్ జనరల్‌గా ప్రమోట్ చేశారు. రష్యా అధికారికంగా ఆయన మృతిని ధ్రువీకరించలేదు. రష్యా సైన్యంలో యూరివిచ్ త్సొకోవ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. రెండు చెచెన్యా పోరాటాల నుంచి రష్యా చేసిన ప్రతి యుద్ధంలోనూ అతడు పాల్గొన్నాడు.

# విశాఖ సమాచారమ్

గురువారం 13-07-2023


## అధికమాసం అంటే...?

మరి కొద్ది రోజులలో ఆషాఢమాసం ముగుస్తోంది. అనంతరం లక్ష్మీప్రదమైన శ్రావణమాసం ప్రవేశిస్తుంది. ఈసారి రెండు శ్రావణమాసాలు రాబోతున్నాయి..

వాటిలో మొదటిది అధికమాసం (ఈ నెల 18 నుంచి). ఇంతకీ 'అధికమాసం' అంటే ఏమిటి? అధిక శ్రావణంలో శుభకార్యాలు చేయవచ్చా..? ఇలా ఎన్నో ప్రశ్నలు సహజంగానే ఎదురవుతాయి.

జ్యోతిష శాస్త్ర ప్రకారం కాలగణన సూర్య, చంద్రుల ఆధారంగా జరుగుతుంది. సూర్యుణ్ణి ఆధారంగా తీసుకొని లెక్కకట్టే కాలమానాన్ని 'సౌరమానం' అనీ, చంద్రుణ్ణి ఆధారంగా తీసుకొనే సంవత్సర గణనాన్ని 'చాంద్రమానం' అనీ అంటారు.

చాంద్రమానంలో నెల అంటే 29.53 రోజులు. దీని ప్రకారం చాంద్రమానంలో ఏడాదికి 354 రోజులు.

సౌరమానంలో ఏడాదికి 365 రోజులు. అంటే సౌరమానానికీ, చాంద్రమానానికీ మధ్య ఏడాదిలో 11 రోజుల తేడా ఏర్పడుతోంది.

ఈ వ్యత్యాసాన్ని సరి చెయ్యడానికి 32 నెలలకు ఒకసారి ఒక మాసాన్ని అధికంగా జోడిస్తారు. దానినే 'అధికమాసం' అంటారు..

అధికమాసంలో ఏం చెయ్యాలి..? అధికమాసాలలో శుభకార్యాలను ఆచరించడం నిషిద్ధమని శాస్త్రాలు తెలియజేశాయి. దీని ప్రకారం వివాహాలు, ఉపనయనాలు, గృహప్రవేశాలు, శంకుస్థాపనలు తదితరాలను ఈ మాసంలో చేయకూడదు..

పితృకార్యాలను కూడా అధికమాసంలో కాకుండా నిజమాసంలోనే జరపాలి. కానీ అధికమాసానికి తనదైన విశిష్టత ఉంది. మహా విష్ణువుకు ఇది ప్రత్యేకమైన నెల. కాబట్టి దీనికి 'పురుషోత్తమ మాసం' అనే పేరును ఆయన ప్రసాదించాడనీ, ఈ మాసంలో చేపట్టే దైవకార్యాలకు అధికమైన ఫలాలు లభిస్తాయని వరమిచ్చాడనీ పురాణాలు చెబుతున్నాయి..

అధికమాస మహిమ గురించి మహా విష్ణువును లక్ష్మీదేవి అడిగినప్పుడు... "పురుషోత్తమమాసంలో ఎవరైతే పుణ్య నదీ స్నానాలు, జప, హోమాలు, దానాలు ఆచరిస్తారో వారికి సాధారణ మాసాల కన్నా అనేక రెట్ల ఫలితాలు లభిస్తాయి. అధిక మాసంలో పుణ్య కర్మలు ఆచరించనివారి జీవితాల్లో కష్ట నష్టాలు ఎదురవుతాయి..

అధికమాసంలో శుక్ల పక్షంలో కానీ, కృష్ణపక్షంలో కానీ అష్టమి, నవమి, ఏకాదశి, ద్వాదశి, చతుర్దశి, అలాగే పౌర్ణమి రోజునైనా కనీసం పుణ్య కార్యాలు చేయాలి. దానివల్ల వారికి అపారమైన పుణ్యఫలం లభిస్తుంది." అని ఆయన చెప్పినట్టు పౌరాణిక కథ ఒకటి ఉంది.

కాబట్టి అధికమాసంలో దైవారాధనలు, పితృఆరాధన, పూజలు, దానధర్మాలు చేయడం వల్ల విశేషమైన పలితాలు లభిస్తాయి. ప్రధానంగా విష్ణుమూర్తి ఆరాధన, విష్ణుసహస్రనామ పఠనం, ఏకాదశి ఉపవాసాలు, వ్రతాలు, దీక్షల వల్ల రెట్టింపు ఫలాలు పొందవచ్చున్నది పెద్దల మాట.

## గాజువాకలో సామజ వరగమన చిత్ర యూనిట్ సందడి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** హాస్య మూవీస్ బ్యానర్ పై ఏకే ఎంటర్టైన్మెంట్స్ తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్న సామజవరగమన చిత్ర యూనిట్ గాజువాకలో బుధవారం సందడి చేసింది. ఆహ్వాన యాత్రలో భాగంగా గాజువాక వచ్చిన హీరో,హీరోయిన్ శ్రీవిష్ణు,రెబా మోనికా జాన్ లకు పట్టణంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కథానాయకుడు శ్రీవిష్ణు మాట్లాడుతూ ఇది పూర్తి కుటుంబ కథా చిత్రమని తెలిపారు.ప్రేక్షకులను అలరించడంతో పాటు యువతకు మంచి సందేశాన్నిచ్చే కథతో దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెప్పారు.ఈనెల 29 న రెండు తెలుగు రాష్ట్రాలలో సినిమా విడుదల అవుతుంది అని తెలిపారు.అనంతరం చిత్ర యూనిట్ ను కరణంరెడ్డి నరసింగరావు,చెర్రీ గణేష్ లు సత్కరించారు.కార్యక్రమంలో సంగీత దర్శకుడు గోపీ సుందర్,పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని రోడ్లు జంక్షన్ ల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ పరిధిలో డిఆర్ఎం కార్యాలయం నుండి దొండపర్తి, అక్కయ్యపాలెం నేషనల్ హైవే వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆయా ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రైల్వే కార్యాలయం నుండి అక్కయ్యపాలెం మీదుగా నేషనల్ హైవే వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.

ప్రధాన రహదారుల్లోను, జగ్గారావు బ్రిడ్జి, వద్ద పారిశుద్ధ్యం సరిగా నిర్వహించడం లేదని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వెంటనే పారిశుద్ధ కార్మికులచే పేరుకుపోయిన వ్యర్ధాలను తొలగించి రహదారులు శుభ్రపరచాలని, దుకాణాలు ముందున్న చెత్తను దుకాణదారులే తొలగించేలా చర్యలు చేపట్టాలని, ప్రతి దుకాణం ముందు చెత్తబుట్టలు ఉండేలా చూడాలని ఆదేశించారు. కొద్దిపాటి వర్షానికి కాలువలోని వ్యర్థాలు రోడ్డుపైకి వస్తున్నాయని, అందుకు ముందస్తుగా కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు.

అనంతరం గవర్నర్ బంగ్లా నుండి నౌరోజీ రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డు ప్రతిపాదనలను తయారు చేయాలని అధికారులను ఆదేశిస్తూ వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్లు ఆర్.వి.జి.కృష్ణ, శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, ఏసీపీలు రఘునాథ, వినయ ప్రసాద్ కార్యనిర్వాహక ఇంజనీరు రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రి పిహెచ్‌డి పరీక్ష కేంద్రాల పరిశీలన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వదవిద్యాలయంలో పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాలు పొందిన వారికి ప్రి పిహెచ్‌డి పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఏయూ ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్ కళాశాలల్లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ జరపడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ట్స్ కళాశాలలో 99, సైన్స్ కళాశాలలో 72, ఇంజనీరింగ్‌లో 73, ఫార్మశీలో 12 మంది పరీక్షకు హాజరవుతున్నారు. మెత్తం పరీక్షలకు 256 దరఖాస్తు చేసినట్లు పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి తెలిపారు.

## ప్రో ఫైనాన్స్ ప్రారంభంతో ఆఫ్ లైన్ రిటైల్ లో సంచలనాలు సృష్టించేందుకు సిద్ధమైన అర్జూ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కన్స్యూమర్ డ్యూరబుల్ రిటైలర్ వ్యాపారాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దడానికి మరియు వారి వ్యాపారాలు మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు అర్జూ ఇండియా సహాయం చేస్తుంది. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బీటూబీ రిటైల్ టెక్ ప్లాట్‌ఫారమ్ అయినటువంటి అర్జూ ఇండియా తన ఫిన్‌టెక్ సర్వీసు ప్రో ఫైనాన్స్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. కంపెనీ ప్రారంభించిన ఈ తాజా ప్రో ఫైనాన్స్ ఫిన్‌టెక్ సర్వీసు, ఆఫ్‌లైన్ రిటైలర్‌లు ఎదుర్కొంటున్న రెండు ప్రబలమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. స్టోర్‌లో అమ్మకాలను మరింతగా పెంచడం, దుకాణదారులకు అధిక-విలువ ఉత్పత్తులను విక్రయించడం లాంటి విషయాల్లో ఎంతగానో ఉపకరిస్తుంది.

అర్జూ డిజిటల్-ఫస్ట్ విధానంలో.. అధిక-విలువైన వస్తువుల వ్యాపారంలో ఆఫ్‌లైన్ రిటైలర్ల అభివృద్ధికి ఇబ్బంది కలిగించే అడ్డంకులను తొలగిస్తుంది. పేమెంట్స్, కన్స్యూమర్ ఫైనాన్స్, బ్యాంక్ నేతృత్వంలోని ఆఫర్‌లను మిళితం చేసే వినూత్న చెక్‌అవుట్ సొల్యూషన్‌లను అందిస్తుంది. తద్వారా, రిటైలర్ లు తమ సవాళ్లని అధిగమించి వారి వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి అర్జూ ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఈ సందర్భంగా అర్జూ సీఈఓ ఖుష్ నుద్ ఖాన్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "ఆఫ్‌లైన్ రిటైల్ కోసం అత్యాధునిక చెక్‌అవుట్ సొల్యూషన్‌ను తీసుకొచ్చినందుకు మాకు ఎంతగానో సంతోషంగా ఉంది. దీంతో మీ స్టోర్ శక్తివంతంగా మారుతుంది.

వివిధ పద్ధతుల ద్వారా ఫైనాన్స్ అందించడానికి మరియు చెల్లింపులు ఆమోదించడానికి వీలు కల్పిస్తుంది. రిటైలర్‌లకు సాధికారత కల్పిస్తూనే అర్జూ ప్రో ఫైనాన్స్ నుండి క్రెడిట్ షాపర్‌లకు కూడా అందించడం జరుగుతుంది. తద్వారా వారి జీవనశైలిని మెరుగుపరచడానికి మెరుగైన ఆర్థిక ప్రాప్యత కోసం వారికి అవకాశాలను అందిస్తుంది.

# జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని సిడిఎంఎ, జిల్లా అధికారి పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన గాజువాక జోన్ 87వ వార్డు పరిధిలోని వడ్లపూడి లో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిడిఎంఎ మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలని తెలుసుకొని పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అర్హులైన వారికి అందులో 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 87 వార్డులో వాలంటీర్లు, గృహసారదులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అవసరమయ్యే సర్టిఫికెట్ల కొరకు పరిశీలించగా 1050 మందికి వివిధ సర్టిఫికెట్ల అవసరం రాగా ప్రస్తుతం 660 సర్టిఫికెట్లు సిద్ధం చేసి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన సర్టిఫికెట్లు త్వరలోనే సచివాలయాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష అనే కార్యక్రమం చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి వారికి కావలసిన సర్టిఫికెట్లు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తదుపరి గాజువాక శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన మనిషి మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని తద్వారా ఎంతో మందికి 11 రకాల సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఇటువంటి బహుత్రా కార్యక్రమం దేశంలోనే ఎక్కడా నిర్వహించడం లేదని ఇది మన రాష్ట్ర ముఖ్యమంత్రి సహృదయంతో తీసుకున్న నిర్ణయం అని తెలిపారు. పేద ప్రజలు అధికారుల చుట్టూ తిరగకుండా అధికారులే మన వద్దకు వచ్చి మనకు కావలసిన సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందన్నారు.

అనంతరం సిడిఎంఎ, జిల్లా అధికారి పి.కోటేశ్వరరావు సబ్బవరం, పెద్ద ముసుడివాడలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన ఇక్కడ నిర్మిస్తున్న ఇండ్ల వివరాలు, పని జరిగే విధానం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న ఇండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని అందుకు కాలనీ నిర్మాణం వేగవంతం చేయాలని అవసరమైతే అదనపు కార్మికులను ఏర్పాటు చేసి పని వేగం పెంచాలని హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు వైయస్సార్సీపి గాజువాక ఇన్చార్జ్ తిప్పల దేవాన్ రెడ్డి, జోన్ 6 జోనల్ కమిషనర్ సింహాచలం, గాజువాక తహసిల్దార్, పలువురు జిల్లా అధికారులు, లబ్ధిదారులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**ఆముదాలవలస:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం సరుబుజ్జిలి మండలం తెలికి పెంట సచివాలయం పరిధిలో తెలికి పెంట గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి సభాపతి హాజరయ్యారు. టోకెన్లు జనరేట్ చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల పాటు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో అందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేని వారు ఈ కార్యక్రమం వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వమే మీ ఇంటి ముందుకు వచ్చి 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. ఇదివరకు మండల కార్యాలయాలు చుట్టూ తిరిగినా రాని సర్టిఫికెట్లు నేడు వాలంటీర్లు, గృహసారథులు ఇంటి ముందుకే వచ్చి సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు.అర్హులు అయిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు,పత్రాలు సజావుగా తమ ఇంటి వద్దే అందచేయడం జరుగుతుందన్నారు. అలాగే పౌరులందరికీ రక్షణకు కృషి చేసే దిశగా రాష్ట్రంలో 2.6 లక్షల వాలంటీర్లు, 1.5 లక్షల సచివాలయం సిబ్బంది, 3 వేల మండల అధికారులు, 15 వేల పైన జగనన్న సురక్ష క్యాంపులు ద్వారా 1.6 కోట్ల గృహాలను సర్వే చేస్తున్నారని తెలిపారు.ఇటువంటి కార్యక్రమం ఇదివరకు ఎప్పుడూ ఏ ప్రభుత్వం చేసి ఉండలేదన్నారు.జగనన్న ప్రభుత్వం నిబద్ధతతో పారదర్శకమైన పారదర్శకమైన పాలన అందిస్తుందనడానికి ఇది నిదర్శనం అన్నారు.

ఉత్తమ పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే వీ జీ సత్యనారాయణ, జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు బెవర కృష్ణవేణి, వైస్ ఎంపీపీలు శివానంద బాబు, లావెటి అనిల్ కుమార్, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, బీసీ సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ స్థానిక నాయకులు రావాడ రవి సిహెచ్ ముఖలింగం, మీసాల లక్ష్మణరావు, మీసాల రాము, బాన్నా రాము, కింజరాపు సురేష్ తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త వి సత్యనారాయణకు ఆర్థిక సహాయం అందిచంచిన టిడిపి రైతు ప్రతినిధి జి శ్రీనివాసరావు



కశింకోట మండలం బయ్యవరం గ్రామంలో కాన్సర్ తో బాధ పడుతున్న సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త వీరాబత్తిని సత్యనారాయణకు సహృదయంతో,మానవతా దృక్పథం తో తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి, సోమవరం ప్రెసిడెంట్ శ్రీ గొంతిని శ్రీనివాసరావు గారు 25000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి శ్రీ ఉగ్గిని రమణమూర్తి గారి సమక్షంలో అందించారు.ఈ సందర్భంగా శ్రీను గారు మాట్లాడుతూ వీరాబత్తిని సత్యన్నారాయణ కు ఆపరేషన్ చేయించుకుని ఆరోగ్యంగా వుండాలని,నీకు ఏమి కాదని ధైర్యం గా వుండమని కుటుంబ సద్యులకు సత్యనారాయణ కు ధైర్యం చెప్పారు.. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాస్టర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఫాస్టర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తమని సిటీ ఫాస్టర్స్' సమావేశం లో స్టేట్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డానియేల్ పాల్ తెలిపారు. స్థానిక మాధవనగర్ ప్రార్థనా మందిరం నందు సిటీ ఫాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు డా.బి. ఇమ్మానుయేలు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డా.డానియేల్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరై సందేశం అందించారు. ఇటీవల బిషప్ డా. డానియేల్ పాల్ స్టేట్ ఫాస్టర్స్ పెలోషిప్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా



కాకినాడ జిల్లా ఫాస్టర్స్ పెలోషిప్ నుండి బిషప్ జి. జోసఫ్ బెన్నీ, డా. శీరం ఐజక్, డా.మిసో విజయకుమార్, రీజనల్ ఫాస్టర్స్ ఫెలోషిప్ నుండి రెవ. పరిమి ఐజక్, రెవ. పి.సుద్రక్, రెవ.సిహెచ్.శామ్యూల్ విక్టర్, సిటీ ఫాస్టర్స్ ఫెలోషిప్ నుండి రెవ. బి. ఇమ్మానుయేలు, రెవ.జాకబ్, రెవ.జయదీప్, రెవ. వంగా సాల్మన్ థామస్, రెవ. కుర్రా ప్రకాష్, రెవ.యం.డి.జానీ, బిషప్ విలియం, ఏఐసిసి సభ్యులు రెవ.డి. చార్లెస్, రెవ. డి.విల్సన్ తదితరులు డానియేల్ పాల్ను ఘనంగా సత్కరించారు. అదే విధంగా స్టేట్ ఫాస్టర్స్ పెలోషిప్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన బిషప్ జి.జోసఫ్ బెన్నీనీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని దైవజనులు ఫాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రేక్‌ఫాస్ట్‌లో పొరపాటున కూడా ఈ ఆహారాలు తినకండి



ప్రస్తుత కాలంలో పని బిజీలో పడి.. ఎవరూ ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపడం లేదు.. జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం.. పలు అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. అయితే, ఉదయం ఎంత బాగా ప్రారంభమైతే మీ రోజు అంత మెరుగ్గా ఉంటుంది. అంటే.. అల్పాహారం విషయంలో మాత్రం అస్సలు లైట్ తీసుకోవద్దంటున్నారు.

అల్పాహారంలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వును మాత్రమే తీసుకోవాలి. అయితే కొంత జాగ్రత్త కూడా అవసరం. అల్పాహారంలో ఏవి పడితే అవి తింటే.. ఆరోగ్యం పాడవుతుంది. ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్‌లో కొన్ని పదార్థాలు తీసుకోకూడదు.

గత కొన్ని సంవత్సరాలుగా అల్పాహారం సమయంలో తృణధాన్యాలకు సంబంధించిన బ్రెడ్ లు తినే ధోరణి చాలా పెరిగింది. అయితే ఇవి ప్రాసెస్ చేసి తయారు చేయబడినందున ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. అందులో తృణ ధాన్యాల పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది.. చక్కెర పరిమాణం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, ఇది మధుమేహం, ఊబకాయం, గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.

ఉదయం పూట పండ్లు, వాటి రసాలను తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని భావిస్తారు. అయితే కొందరు మార్కెట్‌లో లభించే ప్యాక్ చేసిన పండ్ల రసాలను తీసుకుంటారు. ప్యాక్ చేసిన జ్యూస్‌లలో అధిక మొత్తంలో ప్రిజర్వేటివ్‌లు, షుగర్ ఉంటాయి. ఇవి మన ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి కావున ఈ అలవాటును మార్చుకోండి..

ఈ రోజుల్లో బ్రేక్‌ఫాస్ట్‌లో పెరుగుకు బదులుగా రుచిగల పెరుగులను తినే ట్రెండ్ చాలా పెరిగింది. అయితే ఈ ఫుడ్ ఐటమ్‌లో షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. అందుకే ఉదయం పూట దీనిని తినకూడదు.

## చర్మం చాలా జిడ్డుగా ఉందా? అయితే ఈ ఆయుర్వేద చిట్కాలను ప్రయత్నించండి



ఒక్కొక్కరికి ఒక్కో రకమైన చర్మం ఉంటుంది. కొందరికి డ్రై స్కిన్, కొందరికి ఆయిల్ స్కిన్ మరియు చాలా మంది చాలా సెన్సిటివ్ స్కిన్ కలిగి ఉంటారు. ముఖ్యంగా అన్ని కాలాల్లో కొంతమందికి జిడ్డు చర్మం సమస్యగా ఉంటుంది.

ముఖ్యంగా వేసవిలో మీ చర్మం లేదా చర్మం జిడ్డుగా ఉండటమే కాకుండా వేసవిలో ఎక్కువగా చెమట పట్టడం వల్ల కూడా చాలా సమస్యలు వస్తాయి. కానీ చింతించకండి. ఎలాంటి రసాయనాలు వాడకుండా ఇంట్లోనే ఆయుర్వేద ఉత్పత్తులను ఉపయోగించి మీ చర్మాన్ని సంరక్షించుకోవచ్చు.

**చందనం/గంధం పొడి:**

అర చెంచా గంధపు పొడిని నీళ్లలో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జిడ్డు చర్మానికి ఇది చక్కటి పరిష్కారం. అంతేకాకుండా, మొటిమలు, డార్క్ సర్కిల్ అన్ని సమస్యలు కూడా తొలగిపోతాయి.

**గోధుమ పిండి, నిమ్మరసం:**

గోధుమ పిండి, పసుపు మరియు నిమ్మరసం కలపండి. నిమ్మరసానికి బదులుగా పెరుగు కలుపుకోవచ్చు. దీన్ని ఫేస్ ప్యాక్ లాగా మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. దీన్ని ముఖానికి, మెడకు పట్టించి పదినిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే ముఖం కాంతివంతంగా మారి జిడ్డు చర్మం తొలగిపోతుంది. గోధుమ పిండికి బదులుగా కడ్లీ పిండిని కూడా ఉపయోగించవచ్చు. చికపా పిండి కూడా జిడ్డుగల చర్మానికి అద్భుతమైన చికిత్స, కానీ కొంతమందికి, చిక్‌పా పిండిని ఉపయోగించడం వల్ల చర్మం పాడిబారుతుంది. కాబట్టి ముందుగా వేరుశెనగ పిండి మీ చర్మానికి సరిపోతుందో లేదో చెక్ చేసుకోండి.

**పాలు:** జిడ్డు చర్మానికి పాలను అప్లై చేయడం వల్ల మరిన్ని సమస్యలు వస్తాయని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది తప్పు, పాలు యొక్క క్లెన్సర్ లక్షణం ముఖం యొక్క చర్మాన్ని లోతుగా రక్షిస్తుంది మరియు చర్మంలోని ఆయిల్ కంటెంట్‌ను కూడా తొలగిస్తుంది. ఇది చర్మం పొడిబారకుండా కూడా చేస్తుంది. పాలతో ముఖాన్ని కడుక్కోవడం వల్ల చర్మంలోని రంధ్రాలు సెబమ్ లేదా ఆయిల్‌తో మూసుకుపోకుండా నిరోధించవచ్చు.

తేనె దాదాపు ప్రతి ఒక్కరి ఇంట్లో నెయ్యి ఉంటుంది. ఇది జిడ్డు మరియు పొడి చర్మానికి రక్షణను అందిస్తుంది. చర్మం యొక్క ఉత్తమ సహజ మాయిశ్చరైజర్ లాగా పనిచేస్తుంది. తేనెను సన్నగా ముఖానికి రాసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేస్తే ముఖంలో మెరుపు పెరగడమే కాకుండా వయసు పైబడిన మచ్చలు కూడా తొలగిపోతాయి.

ముల్తానీ మిట్టి ముల్తానీ మిట్టి జిడ్డు చర్మానికి ఉత్తమమైన ఔషధం. ముల్తానీ మిట్టి అన్ని రకాల చర్మాలకు చికిత్స చేయగలదు, జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ముల్తానీ మిట్టిని ఒక గిన్నెలో వేసి అవసరమైనంత రోజ్ వాటర్ వేసి పేస్ట్ లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ముఖం, మెడపై రాసి ఆరిపోయే వరకు అలాగే ఉంచాలి. తర్వాత కడగాలి. ఇలా రెగ్యులర్ గా చేస్తే జిడ్డు చర్మం పోయి హెల్తీ గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం అవుతుంది.

కలబంద సహజసిద్ధమైన అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల జిడ్డు చర్మం తొలగిపోవడమే కాకుండా ముఖంలో మెరుపు పెరుగుతుంది. ముఖంపై వృద్ధాప్య గుర్తులను నివారిస్తుంది. రాత్రి పడుకునే ముందు అలోవెరా జెల్ ను ముఖానికి రాసుకుంటే చాలా మంచిది.

## డయాబెటిక్ వ్యాధిగ్రస్థులు చెరుకు రసం తాగకూడదు



అయితే చెరుకు రసం ఆరోగ్యపరంగా ఎంత మంచిదైనా కొందరు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగకూడదు. పొరపాటున కూడా తాగకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చెరుకు రసం ఎవరెవరు, ఎలాంటి వాళ్లు తాగకూడదో పరిశీలిద్దాం.

వేసవి వచ్చిందంటే చాలు చెరుకు రసం బండ్లకు డిమాండ్ పెరుగుతుంటుంది. చెరుకు రసంతో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. చెరుకురసంలో కాల్షియం, ఇత్తడి, ఐరన్ పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలు శరీరానికి చాలా అవసరం. చెరుకు రసం క్రమం తప్పకుండా తాగుతుంటే ఐరన్ లోపం ఉండదు. అయితే కొందరు చెరుకు రసం అతిగా సేవించకూడదు. కొందరు అస్సలు తాగకూడదు.

డయాబెటిస్ వ్యాధిగ్రస్థులు చెరుకురసం తాగడం మంచిది కాదు. ఎందుకంటే చెరుకురసం గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. దాంతో మధుమేహం వ్యాధిగ్రస్థులకు హాని కల్గిస్తుంది. ఇక జలుబు, తుమ్ములు బాధిస్తుంటే చెరుకు రసానికి దూరంగా ఉండాలి. లేకపోతే ఈ సమస్య మరింత పెరుగుతుంది. ముఖ్యంగా శీతాకాలంలో చెరుకు రసం తాగితే అనర్థాలే ఎక్కువ.

కొంతమందికి వివిధ కారణాలతో కడుపు సంబంధిత సమస్యలుంటాయి. ఈ సమస్యలతో బాధపడేవాళ్లు చెరుకు రసం తాగకపోవడమే మంచిది. ఎందుకంటే కడుపులో సమస్య ఉన్నప్పుడు సహజంగానే జీర్ణక్రియ దెబ్బతింటుంది. ఈ పరిస్థితుల్లో చెరుకు రసం తాగడం అలవాటు చేసుకుంటే సమస్య మరింత పెరుగుతుంది. కొంతమందికి పళ్లలో కేవిటీస్ సమస్య ఉంటుంది. ఈ సమస్య ఉన్నవాళ్లు చెరుకురసం తాగకూడదు. ఎందుకంటే ఇందులో ప్రకృతి సహజ సిద్ధ పంచదార పెద్దమొత్తంలో ఉంటుంది. దాంతో పళ్లకు నష్టం కలుగుతుంది.

## వర్షాకాలంలో ఈ ఫుడ్ కాంబినేషన్ తినకూడదు



వర్షాకాలంలో వేడి నుంచి ఉపశమనం పొందేందుకు.. అహ్లాదకరమైన వాతావరణంలో ఉండేదుకు ఇష్టపడుతాం. కంఫర్ట్ జోన్‌లో ఉండేందుకు ప్లాన్ చేసుకుంటాం. మరోవైపు, ఈ సీజన్‌లో మంచి స్పైసీ ఫుడ్ లభిస్తే.. ఆ సీజన్‌ను ఆస్వాదించవచ్చు.అయితే, ఈ సీజన్‌లో కొన్ని ఫుడ్ ఐటమ్స్ కాంబినేషన్‌లో మీకు సమస్యలు వస్తాయి. ఇవి కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి.

వర్షాకాలంలో ఈ ఫుడ్ కాంబినేషన్‌కు దూరంగా ఉండండి..

పాల ఉత్పత్తులతో కూడిన సిట్రస్ పండ్లు- వర్షాకాలంలో నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లతో పాలు, పెరుగు లేదా పనీర్ వంటి పాల ఉత్పత్తులను కలిపి తినకూడదు. దీని వల్ల జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. సిట్రస్ పండ్లలో ఉండే యాసిడ్ డైరీ కడుపులో పేరుకు పోయేలా చేస్తుంది. దీని కారణంగా మీరు అసౌకర్యానికి గురికావచ్చు. మీకు అజీర్ణం ఉండవచ్చు.

పిండి పదార్థాలు మాంసంతో రెడ్ మీట్, చికెన్ మాంసం, రైస్ బ్రెడ్, బంగాళదుంపలు వంటి పిండి పదార్థాలతో మాంసాన్ని కలపడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ప్రోటీన్, కార్బోహైడ్రేట్ కలయికకు వివిధ జీర్ణ ఎంజైమ్‌లు అవసరమవుతాయి, ఇవి మీ జీర్ణవ్యవస్థపై ఒత్తిడిని కలిగిస్తాయి. అటువంటి కలయికను నివారించడానికి ప్రయత్నించండి.

**ఆహారంతో పాటు పండ్లు-** ఆహారం తిన్న వెంటనే పండ్లు తినడం కూడా మానేయాలి. ఇది మీ కడుపులో కిణ్వ ప్రక్రియకు కారణమవుతుంది. పండ్లు త్వరగా జీర్ణమవుతాయి. ఇతర ఆహారాలతో కలిపినప్పుడు ఉబ్బరం, గ్యాస్ ఏర్పడుతుంది.

ఆహారంతో పాటు శీతల పానీయాలు- చాలా మందికి శీతల పానీయాలు, కార్బోనేటేడ్ డ్రింక్స్ వంటి పానీయాలు తినేటప్పుడు తీసుకోవడం అలవాటు. ఇది మీ జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. చల్లని ఉష్ణోగ్రత రక్త నాళాలను కుదించగలదు. జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది.

వేయించిన, కారంగా ఉండే ఆహారం- వర్షాకాలంలో జీర్ణవ్యవస్థ ఇప్పటికే నెమ్మదిగా పని చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు కారంగా , వేయించిన ఆహారాన్ని కలిపి తింటే, అది మీ జీర్ణవ్యవస్థపై భారం పడుతుంది. ఇది అజీర్ణం, అసౌకర్యానికి దారి తీస్తుంది. సులభమైన జీర్ణక్రియను ప్రోత్సహించడానికి తేలికపాటి వంట పద్ధతులను ఎంచుకోండి. తేలికపాటి సుగంధ ద్రవ్యాలు మాత్రమే ఉపయోగించండి.

కెఫిన్, పాల ఉత్పత్తులు- పాల ఉత్పత్తులతో కాఫీ లేదా టీ వంటి కెఫిన్ కలపడం యాసిడ్ రిఫ్లక్స్, జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కెఫీన్ కడుపులో యాసిడ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది పాలతో కలిపినప్పుడు పెరుగుతుంది.

వర్షాకాలంలో ఎంత హైజెనిక్ ఆహారం తీసుకుంటే అంత మంచింది. తీసుకునే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏ కొద్దిపాటి నిర్లక్ష్యం చేసిన అది మన ఆరోగ్యంపైనే కాదు మన ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపిస్తుంది.

## గ్రీన్ యాపిల్స్ తో డబుల్ బెనిఫిట్స్



యాపిల్ ఎన్నో పోషకాలు, ప్రొటిన్లుకు మూలం. అందుకే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని చెబుతారు ఆరోగ్య నిపుణులు. అందరూ ఎక్కువగా రెడ్ యాపిల్ తింటారు. కానీ గ్రీన్ యాపిల్ వల్ల కూడా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయ్. గ్రీన్ యాపిల్‌లో కాల్షియం, ఐరన్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న కారణంగా పలు వ్యాధులను దూరం చేస్తాయి.

**ఎముకలను దృఢంగా చేస్తాయి:** గ్రీన్ యాపిల్స్ లో క్యాల్షియం మంచి మొత్తంలో ఉన్న కారణంగా ఎముకల ఆరోగ్యానికి కాపాడుతుంది. ఎముకలు బలహీనతతో బాధపడేవారు ప్రతిరోజూ గ్రీన్ యాపిల్ తినవచ్చు.

**కాలేయాన్ని బలోపేతం చేస్తాయి:** గ్రీన్ యాపిల్స్‌లో ఉండే పోషకాలు కాలేయాన్ని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. గ్రీన్ యాపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ వల్ల జీర్ణక్రియకు మేలు చేస్తాయి.

జీర్ణక్రియలో ప్రయోజనకరంగా ఉంటుంది: గ్రీన్ యాపిల్ జీర్ణక్రియకు చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు చాలా మేలు చేస్తుంది. గ్రీన్ యాపిల్ తినడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది.

బరువు తగ్గవచ్చు: గ్రీన్ యాపిల్స్ లో ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. గ్రీన్ యాపిల్ రోజూ తింటే బరువు తగ్గవచ్చు.

**కంటి చూపును పెంచుతాయి:** గ్రీన్ యాపిల్ లో విటమిన్ ఎ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. ఇది కళ్లకు మేలు చేయడంలో ఉపయోగపడుతుంది. ఆపిల్ కంటి చూపును పెంచడంలో ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొంటున్నారు వైద్యులు.

**ఊపిరితిత్తులకు మేలు చేస్తాయి:** గ్రీన్ యాపిల్ వినియోగం ఊపిరితిత్తులకు మేలు చేస్తుంది. దీన్ని తినడం వల్ల ఊపిరితిత్తుల పని తీరును బలోపేతం చేసి.శ్వాస సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

## పుట్టగొడుగులతో మధుమేహాన్ని నివారించవచ్చు!

మారుతున్న జీవనశైలి వల్ల ప్రజలు అనేక సమస్యల బారిన పడుతున్నారు. రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం వంటి సమస్యలు నేటి కాలంలో సర్వసాధారణమైపోయాయి. మధుమేహం అటువంటి వ్యాధి, దీనిలో అనేక ఆహార పదార్థాలను నివారించమని సలహా ఇస్తారు. డయాబెటిక్ రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే ఆహారాన్ని తినకూడదని వైద్యులు సూచిస్తున్నారు. దీనివల్ల మధుమేహం సమస్య పెరుగుతుంది. అందుకే చాలా మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహార పదార్థాల విషయంలో అయోమయంలో ఉంటారు. ఎలాంటి ఆహారం ఎంచుకోవాలో అర్థం కాదు.

డయాబెటిక్ రోగులు వారి ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని చేర్చుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగుల వినియోగం సరైనదా కాదా అనేది ఇప్పుడు ప్రశ్న.

డయాబెటిస్‌ను నివారించడానికి మరియు నియంత్రించడానికి పుట్టగొడుగులు ఉత్తమమైన ఆహారాలలో ఒకటి. అవును, పుట్టగొడుగులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని నివారించవచ్చు మరియు బరువు నియంత్రణ, జీర్ణక్రియ, గుండె సమస్యలతో సహా అనేక ఆరోగ్య పరిస్థితులకు పుట్టగొడుగులు మాత్రమే పరిష్కారం.

పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యకరమైన శరీరానికి మేలు చేసే ఇలాంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉందా లేదా? మా నిపుణుల అభిప్రాయం ప్రకారం, డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగులు ప్రయోజనకరంగా ఉంటాయి. పుట్టగొడుగులు స్టార్చ్ లేనివి, ఇది రక్తంలో చక్కెర రోగులకు మంచిది. ఇది కాకుండా, ఫైబర్ ఇందులో కరుగుతుంది, ఇది మధుమేహ రోగులకు చాలా మంచిది.

అధిక పోషక విలువ పుట్టగొడుగులు వాటి గొప్ప పోషకాహార ప్రొఫైల్ కారణంగా చాలా ఆరోగ్యకరమైనవి. పుట్టగొడుగులలో 90% నీరు ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి మరియు కేలరీల నియంత్రణకు గొప్పది. ఇంకా, పుట్టగొడుగులు తక్కువ కొవ్వు, అధిక ప్రోటీన్ మరియు పోషకాలు అధికంగా ఉండే ఆహారం.

తక్కువ గ్లైసెమిక్ సూచిక పుట్టగొడుగులు తక్కువ GIని కలిగి ఉంటాయి అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. మధుమేహం కోసం ఆహారాన్ని ప్లాన్ చేస్తున్నప్పుడు, తక్కువ GI ఆహారాలు ఉంచబడతాయి ఎందుకంటే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెరకు చెడ్డవి. పుట్టగొడుగులను తింటే పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.

గుండెకు మంచిది గుర్తుంచుకోండి, మీరు డయాబెటిక్ అయితే, మీకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. పుట్టగొడుగులలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు మరియు కొవ్వు తక్కువగా ఉండటం వల్ల గుండెకు మేలు చేస్తుంది. ఇది శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని అనుమతించదు, ఇది చివరికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, పుట్టగొడుగులు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్నాయని చెబుతారు. పుట్టగొడుగులు రక్తంలో చక్కెరను బాగా గ్రహించేలా చేస్తాయి, ఇది ఇన్సులిన్ నిరోధకతను కలుపుతుంది. మీ రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులను చేర్చుకోవడం వల్ల మధుమేహం




లేని వారిలో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు.

బరువు నిర్వహణ స్థూలకాయం మరియు మధుమేహం పరస్పర సంబంధం కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు బరువు పెరిగే అవకాశం ఉంది. మీకు ఒకటి ఉన్నప్పటికీ, మీకు మరొక సమస్య ఉండవచ్చు. అందువల్ల, మధుమేహం నివారణ మరియు నిర్వహణకు బరువు నిర్వహణ చాలా ముఖ్యం. పుట్టగొడుగులలో కేలరీలు మరియు కొవ్వు తక్కువగా ఉంటాయి కానీ ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. పుట్టగొడుగులను తినడం వల్ల రోజంతా మీ శక్తి స్థాయిలను పెంచుకోవచ్చు.

జీవక్రియ సమస్యలను తగ్గిస్తుంది పుట్టగొడుగులు జీవక్రియ రుగ్మతలు మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఇది అదనపు కొవ్వును కాల్చడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. పుట్టగొడుగుల వినియోగం మధుమేహంతో సంబంధం ఉన్న అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్రమరహిత రక్తంలో చక్కెర స్థాయిలు సమస్యాత్మకంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటానికి సరైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. చివరగా మధుమేహాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మరియు నియంత్రణలో ఉంచుకోవడం అవసరం.

## రక్తాన్ని శుద్ధి చేసే గోంగూర పచ్చడి



గోంగూరలో ఐరన్, క్యాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ గోంగూర తీసుకుంటే జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, ఆయాసం తుమ్ములతో ఇబ్బంది పడేవారు గోంగూరను ఏదోవిధంగా... అంటే ఆహారంగానో లేక ఔషధంగానో పుచ్చుకుంటే స్వస్థత చిక్కుతుంది.

రేచీకటికి రాత్రిపూట సరిగా చూపు కనపడక పోవటం అనే నేత్ర రోగం లేదా దృష్టిదోషంతో బాధపడేవారు భోజనంలో ఆకుకూరగానో, పచ్చడిగానో, ఊరగాయగానో గోంగూర వాడితే కొంతమేరకు మంచి ఫలితం ఉంటుంది. అలాగే గోంగూర రక్తాన్ని శుద్ధి చేస్తుంది. గోంగూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల విటమిన్స్, మినరల్స్ అందుతాయి. గోంగూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి బయటపడవచ్చు.

**గోంగూర పచ్చడికి కావలసిన పదార్థాలు**

గోంగూర - 2 కప్పులు, ధనియాలు - 1/2 టేబుల్ స్పూన్, కారం - 1/2 టేబుల్ స్పూన్, నూనె, ఉప్పు - అవసరమైనంత, ఆవాలు - 1/4 టేబుల్ స్పూన్.

**తయారీ విధానం:** శుభ్రం చేసుకున్న గోంగూరను కడాయి వేడయ్యాక అర టేబుల్ స్పూన్ నూనె వేసి నూనె వేడయ్యాక అందులో వేయాలి. అందులోనే ధనియాలు, కారం సరిపడా ఎండుమిర్చి, పచ్చిమిర్చి వేసుకోవాలి. బాగా వేగాక మిక్సీలో పచ్చడిలా గ్రైండ్ చేసుకోవాలి. ఈ పచ్చడికి మళ్లీ పోపు పెట్టి వేడి వేడి అన్నంలోకి తీసుకుంటే టేస్ట్ అదిరిపోతుంది.

## విద్యార్థులకు విజ్ఞానం

▶ మొదటి ప్రొఫెసర్ కొత్తపల్లి జైశంకర్ అవార్డుతో ఎవరు సత్కరించబడ్డారు ? - ఆచార్య ఎన్ గోపి

▶ ఉత్తర భారతదేశంలో మొదటి స్కిన్ బ్యాంక్ ఇటీవల ఎక్కడ ప్రారంభమైంది ? - న్యూఢిల్లీ

▶ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల ఇంటిగ్రేటెడ్ సిమ్యులేటర్ కాంప్లెక్స్ 'ధృవ్'ని ఎక్కడ ప్రారంభించారు ? - కొచ్చి

▶ ఉచిత న్యాయ సహాయాన్ని అందించడానికి ఇటీవల LADCS'ని ఎవరు ప్రారంభించారు ? - ఉత్తర ప్రదేశ్

▶ ఇటీవల వార్తల్లో నిలిచిన కలైంజర్ కలాం మెమోరియల్ ఎక్కడ ఏర్పాటు చేయబడుతుంది ? - చెన్నై

▶ ఇటీవల విడుదల చేసిన WEF యొక్క గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్-2023లో భారతదేశం ర్యాంక్ ఎంత ? - 127వ

▶ స్కైట్రాక్స్ ద్వారా 2023 సంవత్సరానికి ప్రపంచంలోని ఉత్తమ విమానయాన సంస్థగా ఎవరు అవార్డు పొందారు ? - సింగపూర్ ఎయిర్‌లైన్స్

▶ ఇటీవల అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ద్వారా ఒలింపిక్ ఆర్డర్‌ను ఎవరు పొందారు ? - డా. టెడ్రోస్ ఘెబ్రేయేసస్

▶ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో 200 మ్యాచ్‌లు ఆడిన మొదటి పురుష ఫుట్‌బాల్ క్రీడాకారుడు ఎవరు ? - క్రిస్టియానో రొనాల్డో

▶ యునైటెడ్ నేషన్స్ పబ్లిక్ సర్వీస్ డే 2023 ఎప్పుడు జరుపుకుంటారు ? - 23 జూన్

▶ భారత సైన్యం ఇటీవల 'అగ్నిఅస్త్ర 1' సైనిక వ్యాయామాన్ని ఎక్కడ నిర్వహించింది ? - లడఖ్

▶ ప్రపంచంలోనే అతిపెద్ద రామాయణ ఆలయానికి ఇటీవల ఎక్కడ శంకుస్థాపన చేశారు ? - బీహార్

▶ ఇటీవల భారతదేశం ఏ దేశంతో కలిసి డిఫెన్స్ అగ్మెంటేషన్ ఎకోసిస్టమ్ 'ఇండస్ %‌%'ని నిర్వహించింది ? - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

▶ ACC మహిళల T20 ఎమర్జింగ్ ఆసియా కప్-2023 గెలిచిన మొదటి జట్టు ఏది ? - భారతదేశం

▶ ఉన్నత విద్యా సంస్థల బాలికల కోసం ఇటీవల 'రవాణా వోచర్ పథకం' ఎక్కడ ప్రారంభించబడింది ? - రాజస్థాన్

▶ ప్రతిష్టాత్మక జర్మన్ బుక్ ట్రేడ్ యొక్క శాంతి బహుమతి 2023కి ఇటీవల ఎవరు ఎంపికయ్యారు ? - సల్మాన్ రష్దీ

▶ ఇటీవల చైనీస్ కంపెనీ అలీబాబా యొక్క కొత్త CEO గా ఎవరు నియమితులయ్యారు ? - ఎడ్డీ వూ

▶ 'Burgundy Pvt Hurun India 500' - 2022 నివేదిక ప్రకారం భారతదేశంలో అత్యంత విలువైన ప్రైవేట్ కంపెనీ ఏది ? - రిలయన్స్ గ్రూప్

▶ మధ్య ఐరోపాలో స్వలింగ వివాహాలను ఇటీవల చట్టబద్ధం చేసిన మొదటి దేశం ఏది ? - ఎస్టోనియా

▶ ఇటీవల ఏ దేశంలో శాకాహార డైనోసార్ జాతి 'గోంకొకెన్ నానోయి' అవశేషాలు మొదటిసారిగా కనుగొనబడ్డాయి ? - చిలీ

# చిన్నారిని చంపేసిన కన్నతల్లి



తన్వితతో తల్లి కల్యాణి (పాతచిత్రం)

కాప్రా : వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని కుమార్తెను తల్లే చంపేసింది... పైగా నిద్రలోనే కన్నుమూసిందని బుకాయించింది. ఆమె ప్రవర్తనలో తేడాను గమనించిన పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో నేరాన్ని అంగీకరించింది. కుషాయిగూడ ఠాణా పరిధిలో ఈ నెల 2న మృతి చెందిన నాలుగున్నరేళ్ల చిన్నారి తన్విత కేసును పోలీసులు ఛేదించారు. కన్నతల్లే హత్యచేసినట్లు తేల్చారు. ఠాణాలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ షేక్ షఫీ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి..

కుషాయిగూడ మార్కెట్ వద్ద నివాసం ఉండే నాయక్‌వాడి రమేష్‌కుమార్ ఆటో డ్రైవర్. అదే ప్రాంతానికి చెందిన రాజబోయిన కల్యాణి (22)ని ప్రేమించి 2018లో వివాహం చేసుకున్నాడు. జనగామ జిల్లా నర్మెట్ట ఆమె స్వగ్రామం. ఏడాదికే దంపతులకు కుమార్తె తన్విత (నాలుగున్నరేళ్లు) . తర్వాత కల్యాణి ప్రవర్తనలో మార్పు వచ్చింది. భర్తతో తరచూ గొడవ పడుతూ ఉండేది. 2021 ఫిబ్రవరి నుంచి దంపతులు వేరుగా ఉంటున్నారు. కల్యాణి కూతురు తన్వితతో కలిసి కుషాయిగూడలోని పుట్టింట్లో ఉంటోంది. కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తూ కూతురిని స్థానిక ప్రైవేటు స్కూల్లో చదివిస్తోంది. దూరపు చుట్టమైన జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపూర్‌కు చెందిన ఇండ్ల నవీన్ (19)తో ఉన్న పరిచయం ఇద్దరి మధ్య వివాహేతర సంబంధంగా మారింది.

భర్తకు విడాకులు ఇచ్చాక వివాహం చేసుకోవాలనుకున్నారు. తన్వితను అడ్డు తొలగించుకోవాలని ఇద్దరూ పథకం వేశారు. అందులో భాగంగా నెల 1న శనివారం మధ్యాహ్నం స్కూల్ నుంచి వచ్చి భోజనం చేసిన చిన్నారిని తల్లి కల్యాణి మంచంపై పడుకోబెడుతున్నట్లు నటిస్తూ దిండును ముఖంపై అదిమిపట్టి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసింది. ఈసీఐఎల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న ఆమె తల్లి రేణుక సాయంత్రం వచ్చిచూసే సరికి మనుమరాలిలో కదలిక లేకపోవడం గమనించగా.. పడుకుందంటూ తల్లితో బుకాయించింది. తరవాత కూతురికి ఆరోగ్యం బాగోలేదని భర్తకు ఫోన్ చేసి చెప్పింది. ఆస్పత్రికి తీసుకెళ్లి నిద్రపోయిన తన కూతురు లేవడం లేదని, బతికించాలని వైద్యులను బతిమాలుతూ నటించింది. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కూతురి మృతికి తన భార్యపై అనుమానం వ్యక్తం చేస్తూ ఈ నెల 2న రమేష్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. వైద్యులు ఇచ్చిన నివేదిక ఆధారంగా విచారణ చేపట్టి సాంకేతిక ఆధారాలను సేకరించారు. కల్యాణిని విచారించగా నేరం అంగీకరించింది. హత్యకు ఉపయోగించిన దిండుతో పాటు రెండు చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. ఆమెతోపాటు ప్రియుడు నవీన్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# ఎమర్జెన్సీ ల్యాండింగ్‌లో రన్‌వేపై దొర్లిన విమానం



బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరిన ఓ విమానం సాంకేతిక లోపంతో క్షణాల్లోనే వెనక్కి మళ్లింది. అయితే ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో విమానం రన్‌వేపై అదుపుతప్పి ప్రమాదకరంగా దిగింది.. అదృష్టవశాత్తు విమానం సురక్షితంగా ల్యాండ్ అవడంతో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు.

హాల్ ఎయిర్‌పోర్టు నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరిన ప్రీమియర్ 1ఏ విమానం వీటీ-కేబీఎన్‌లో సాంకేతిక సమస్య ఎదురైంది. ఈ విమానం టేకాఫ్ అయిన తర్వాత ముందు వైపునున్న నోస్ ల్యాండింగ్ గేర్ రీట్రాక్ట్ అవలేదు. దీంతో విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. హాల్ ఎయిర్‌పోర్టులో విమానం దిగుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై నీరు నిలిచింది. ఆ నీటిలోనే విమానం ముందుకెళ్లింది. అప్పటికే నోస్ ల్యాండింగ్ గేర్ సరిగా లేకపోవడంతో ఒక్కసారిగా ముందుకు దొర్లింది. విమానం ముందు భాగం రన్‌వేను తాకి కొంతదూరం అలాగే ముందుకెళ్లింది. చివరకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు డీజీసీఏ వెల్లడించింది. ఘటన సమయంలో విమానంలో ఇద్దరు పైలట్లు మాత్రమే ఉన్నారు. ప్రయాణికులెవరూ లేరని డీజీసీఏ తెలిపింది.

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**విజయనగరం:** బడి ఈడు పిల్లలంతా ఎక్కడ ఉన్నా తప్పనిసరిగా బడిలో చేరాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే ప్రకారం వాలంటీర్లు సర్వే చేసిన బడి బయట ఉన్న పిల్లలందరినీ బడి లో చేర్చాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 3800 మంది డ్రాప్ ఔట్లు ఉన్నట్లుగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ వారి సమీప స్కూల్ లో చేర్పించి వారికీ అన్ని రకాల వసతులను కల్పించాలని సూచించారు. బుధవారం స్థానిక 20 వ వార్డ్ లో నున్న బిపిఎం మున్సిపల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సందర్శించారు. నగరం లో 15 మంది డ్రాప్ ఔట్లు కస్పా హై స్కూల్, జొన్నవలస, జిజిహెచ్ లలో బుధవారం చేరుతుండగా వారిలో 6 గురు డ్రాప్ ఔట్లను బిపిఎంఎం స్కూల్ లో చేర్పించారు. కలెక్టర్ వారితో మాట్లాడి వారికి పుస్తకాలను, స్కూల్ బాగ్స్ ను అందించి బాగా చదువుకోవాలని ఆసీర్వదించారు. పిల్లలతో ముచ్చటిస్తూ వారి పేర్లను, ఏ తరగతి చదువుతున్నదీ , యూనిఫారం , బూట్లు సరిపోయాయా అని ప్రశ్నించారు. 10 వ తరగతి విద్యార్థులు తమకు షూస్ సరిపోలేదని చెప్పగా వాటిని మార్చి కొత్తవి తెప్పించాలని ఎం.ఈ.ఓ కు సూచించారు. ఆనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసారు. స్టాక్ రూమ్ ను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు.

అదే పాఠశాల లో రెండవ స్లాబ్ అవుతున్న పనులను పరిశీలించి నాడు నేడు పనుల పై ఆరా తీసారు. నాడు నేడు క్రింద 15 అదనపు తరగతి గదులు మంజూరు అయ్యాయని ఎం.ఈ.ఓ తెలిపారు. నిర్మాణాల అనంతరం పాత పాఠశాల గోడలకు పెయింటింగ్ వేయించాలని సూచించారు. అందుకోసం ఎస్టిమేషన్ తయారు చేసి ఇవ్వాలని తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వర రెడ్డి, ఎం.ఈ.ఓ లు పివివి రాజు, సత్యవతి, హెచ్ ఎం , ఉపాధ్యాయులు , వార్డ్ సెక్రటరీ , వార్డ్ కార్పొరేటర్ తవిటి రాజు, మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ఉత్తరభారత్‌లో భారీ వర్షాలు.. 100 మందికిపైగా మృతి

ఉత్తర భారత దేశంలో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దాదాపు 100 మందికిపైగా మరణించారు. పంజాబ్‌లో ఘగ్గర్ నదిపై మూడో చోట్ల గండిపడింది.

ఉత్తర భారత దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటి వరకు 100 మందికిపైగా మృతి చెందినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అత్యధికంగా హిమాచల్ ప్రదేశ్‌లోనే 80 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. దీంతోపాటు ఆ రాష్ట్రంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. పలు చోట్ల రోడ్లు కొట్టుకుపోవడం, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటు చేసుకొన్నాయి. హిమాచల్ పర్వత ప్రాంతాల్లో దాదాపు 300 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. పంజాబ్‌లో 15 మంది, ఉత్తరాఖండ్‌లో గత 24 గంటల్లో కొండచరియలు విరిగిపడి 9 మంది చనిపోగా.. 13 మంది గాయపడ్డారు. హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఆస్తినష్టమే రూ.4,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. రాజస్థాన్, పంజాబ్, జమ్మూ కశ్మీర్, హరియాణల్లో కూడా భారీగా వర్షపాతం నమోదవుతోంది.

**1978 తర్వాత ఇదే యమున ఉగ్రరూపం..**

మరోవైపు యమునా నది ఉగ్రరూపం దాల్చింది. ప్రమాదకర స్థాయి అయిన 205.33 మీటర్లను దాటి 207.18 మీటర్లకు చేరింది. గత పదేళ్లలో ఇదే అత్యధికం. చాలా వరకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ నీటి మట్టం 207.49 మీటర్లకు చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ స్థాయి నీటి మట్టం 1978లో నమోదైంది. హరియాణా రాష్ట్రం భారీ స్థాయిలో నీటిని దిగువకు వదులుతుండటంతో పాత యమున వంతెనపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు. దిల్లీలో వర్షాల కారణంగా ఇప్పటి వరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

ఉత్తరాఖండ్‌లో నాలుగు జిల్లాలకు నేడు ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. వీటిల్లో నైనిటాల్, చంపావత్, ఉదమ్‌సింగ్‌నగర్, పౌరీగఢ్‌వాల్ జిల్లాలకు ఇది వర్తిస్తుంది. హరిద్వార్, దేహ్రాదూన్, తెహరీ గఢ్‌వాల్, రుద్రప్రయాగ్ జిల్లాలో ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేశారు.

మరోవైపు పంజాబ్‌లో ఘగ్గర్ నదిపై ఉన్న మూనక్ వద్ద ఓ ఆనకట్ట మూడు చోట్ల దెబ్బతింది. దీంతో పలు గ్రామాలు నీటమునిగాయి. మరమ్మతులు నిర్వహించకపోవడతోనే ఈ ఆనకట్ట దెబ్బతిన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఫుల్లాడు, మక్రౌద్, చందు వద్ద ఆనకట్టకు గండ్లుపడ్డాయి. ఘగ్గర్ నదిలో ప్రమాదకర స్థాయి కంటే రెండు అడుగులు ఎత్తులో నీరు ప్రవహిస్తోంది.

# ఏపీలో భారీ వర్షాలు.. ఈ జిల్లాలకు వాతావరణశాఖ అలర్ట్



ఏపీపై ఉపరితల ఆవర్తనం ప్రభావం కొనసాగుతోంది.. అలాగే నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు ఊపందుకున్నాయి. సోమవారం నుంచి వానలు జోరుగా కురుస్తున్నాయి.. గడచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో వర్షపాతం నమోదైంది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయంటున్నారు. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురుస్తాయంటున్నారు. అక్కడక్కడా పిడిగులు పడే అవకాశం ఉందని.. రైతులు, పశువులు, గొర్రెల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ‘వలపు బేడీ’

**హైదరాబాద్:** అతడో వ్యాపారి. స్మార్ట్‌ఫోన్‌లో ఫేస్‌బుక్ చూస్తుండగా అందమైన యువతి ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపింది. క్షణాల్లో ఆమోదం తెలిపాడు. ఛాటింగ్‌తో మొదలై ఫోన్ నంబర్లు ఇచ్చిపుచ్చుకునేంత వరకూ చేరింది. తాను ముంబయిలో ఉన్నానని.. రెండ్రోజులు సరదాగా గడిపేందుకు వస్తానంటూ ప్రయాణ ఖర్చులకు రూ.50వేలు జమ చేయించుకుంది. ఆరోగ్య సమస్యలతో రాలేక పోతున్నానంటూ వాయిదా వేస్తూ వచ్చింది. అతడు కుటుంబ, వ్యక్తిగత విషయాలను వాట్సాప్ వీడియోకాల్ ద్వారా మాట్లాడుతున్నపుడు రికార్డు చేసి బెదిరించటం ప్రారంభించింది. విషయం బయటపడితే పరువు పోతుందనే ఉద్దేశంతో రూ.20లక్షల వరకూ చెల్లించాడు. మరింత కావాలంటూ డిమాండ్ చేయటంతో బాధితుడు నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు గుర్తించారు. ముంబయికి చెందిన ఆమె ఎంతోమందిని ఇదే తరహాలో మోసగించినట్టు నిర్ధారించారు. అవతలి వారికి నమ్మకం కుదిరినట్టు నిర్ధారించుకోగానే ఆ వ్యక్తి బలహీనతలను ఆమె అంచనా వేస్తుంది. అతడు భార్యతో ఎలా ఉంటాడనే గోప్యమైన వివరాలను సేకరించి డబ్బు వసూలు చేయడం ఈమె శైలి అని గుర్తించారు. మాయలేడి జాబితాలో నగరానికి చెందిన ఎంతో మంది మోసపోయినట్టు సమాచారం. వీరిలో ఇద్దరు మాత్రమే పోలీసులను ఆశ్రయించారు.

సికింద్రాబాద్‌కు చెందిన ఒక వ్యాపారికి ఇన్‌స్టా ద్వారా పరిచయమైన ఒక మహిళ ముంబయి రమ్మంటూ ఆహ్వానించగానే వెళ్లిపోయాడు. అక్కడ ఇద్దరూ హోటల్‌రూమ్‌లో ఉండగా వచ్చిన అగంతకులు ఫొటోలు, వీడియోలు తీసి బెదిరించి భారీగా డబ్బు గుంజినట్టు తెలుస్తోంది. నగరానికి వచ్చాక విషయం మిత్రులతో పంచుకోవటంతో ఘటన వెలుగు చూసింది. వలపు వలతో మోసపోయినట్టు గుర్తించిన బాధితులు ప్రశ్నిస్తే కిలేడీలు ఎదురు తిరుగుతున్నారు. తమనే లైంగికంగా వేధించారంటూ ఛాటింగులు, వ్యక్తిగత ఫొటోలు బయటపెట్టగానే బాధితులు మౌనం వహిస్తున్నారు. ఈ తరహా బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే కుటుంబ పరువు పోతుందనే భయంతో వెనుకడుగు వేస్తున్నారని నగర సైబర్‌క్రైమ్ ఏసీపీ కేవీఎం ప్రసాద్ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయమయ్యే వారితో వ్యక్తిగత అంశాలు పంచుకోవద్దని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, ముత్యాలమ్మ పాలెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పాడేరు ఘాట్ రోడ్డు లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొక తీవ్ర గాయాలు. వివరాలకు వెళితే ముత్యాలమ్మ పాలెం గ్రామానికి చెందిన చింతకాయల సతీష్ (23), అతని స్నేహితుడు విక్రమ్ కలిసి మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంపై పాడేరు మోదకొండమ్మ గుడికి వెళ్లి తిరిగి వస్తుండగా ఘాట్ రోడ్లో. అనకాపల్లి నుంచి పాడేరు వస్తున్న ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొనడంతో సతీషు అక్కడ కట్టడం మృతి చెందాడు. విక్రమ్ తీవ్ర గాయాలు కావటంతో పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చేతికి అందించిన కుమారుడు ని మృత్యువు కబలించడంతో ముత్యాలమ్మ పాలెం లో వారి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# ఆపద ప్రబంధన్ పురస్కార్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** దేశంలో విపత్తు నిర్వహణ రంగంలో విశేష సేవలందించిన సంస్థలు, వ్యక్తులకు గుర్తింపునిస్తూ సత్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్‌కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023, ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవచ్చని.. ఆన్‌లైన్ దరఖాస్తు, ఇతర వివరాలు http://awards.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. వ్యక్తిగత, సంస్థల కేటగిరీల కింద దరఖాస్తు చేసుకోవచ్చని.. సంస్థ అవార్డుకు ఎంపికైతే రూ. 51 లక్షలు, వ్యక్తిగతంగా అవార్డుకు ఎంపికైతే రూ. 5 లక్షలు నగదు పురస్కారం లభిస్తుందని వివరించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి అయిన 2024, జనవరి 23వ తేదీన మొత్తం మూడు నగదు అవార్డులను ప్రకటిస్తారని కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డులో “జగనన్న సురక్ష” క్యాంపు

## ప్రజల వద్దకే పరిపాలన : కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గాఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా "జగన్న సురక్ష" క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఈ రోజున విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డు జ్యోతినగర్లో "జగనన్న సురక్ష" క్యాంపు జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ శ్రీ కె.కె రాజు గారుపాల్గొని లబ్దిదారులకు సంబందిత సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో 54వార్డు కార్పొరేటర్ చల్లా రజిని & ఈశ్వరరావు, జోనల్ కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ,తసీల్దార్ జయ, EE శ్రీనివాస్, APD పద్మావతి, JCS మండల కన్వీనర్ అమర్ రెడ్డి,సీనియర్ నాయకులు చిరంజీవి,షేక్ బాబ్జి, రమణమ్మ, అచ్చుతరావు, వెంకటేష్, రాధకృష్ణ, శంకర్, దంతు, శ్రీనివాస్, నాగరాజు, పారన్న, దిలీప్, హరినాథ్ రెడ్డి, సోమేశ్, అప్పారావు, ఇతర ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది,వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతా లేఖన యజ్ఞంద్వారా జీవిత సాఫల్యం : ఉడిపి స్వామిజి

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మానవ జీవితానికి అద్భుతమైన అవకాశాలు మంచి ఆలోచనలను కలిగించే భగవద్గీతను సామాన్యులకు సైతం పరిచయం చేయాలన్న ఉద్దేశంతో కోటి గీతా లేఖన యజ్ఞకార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పుత్తిగె మఠాధీశులు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజి తెలిపారు. కాకినాడ పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమానికి ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ఆయన ప్రసంగించారు. జీవితంలో ఒక్కసారి వచ్చే అద్భుత అవకాశాన్ని అందిపుచ్చుకొని వెలకట్టలేని అవకాశాలను పొందడానికి వ్రాతపూర్వకంగా పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఈ మహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గీతా లేఖనానికి అవసరమైన పుస్తకాలను తాము అందజేస్తామని అయితే ముందుగా వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ప్రపంచంలోఉన్న అన్ని భాషలలో ప్రచురితమైన గ్రంథం భగవత్‌గీత ఒకటేనని అటువంటి విలువైన సంపదను ప్రస్తుత ప్రంచానికి అందించాలన్న భావనతో అన్ని భాషలలోను వ్రాసే విధంగా అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. రోజుకు రెండు శ్లోకాలుచొప్పున రాశినయెడల కేవలం రెండు సంవత్సరాల కాలంలో లేఖన యజ్ఞ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి అవుతుందని స్వామిజి చెప్పారు. భగవద్గీత లేఖన పుస్తకాన్ని కాకినాడ మధ్వసభ యువజన విభాగ అధ్యక్షులు మాధ్వ పురోహితులు యాతగిరి మధ్వేష్‌కు స్వామిజి అందజేసి ఆశీర్వదించారు. ఇటువంటి కార్యక్రమం లో పురోహితులనుసైతం భాగస్వామ్యం చేయడంద్వారా అధిక సంఖ్యలో ప్రజలను ఈ కార్యమ్రంలో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తారన్న భావనను



స్వామిజి వ్యక్తంచేసారు. లేఖన యజ్ఞ కార్యక్రమాన్ని సంకల్పంతో ప్రారంభించడమే కాక భగవంతుని అనుగ్రహంతో ఈ మహా యజ్ఞాన్ని దిగ్విజయంగా పూర్తిచేయాలన్న శక్తి సామర్ధ్యాలను ఉడిపి శ్రీకృష్ణుడు కల్పించాలన్న భావనతో ప్రార్థించాలని స్వామిజీ సూచించారు. భగవద్గీతా లేఖన యజ్ఞ పుస్తకాలకొరకు 8801007700కి ఎస్.ఎమ్.ఎస్. ద్వారా తెలియపర్చిన అందజేయబడుతుందని స్వామిజి వివరించారు. ఉడిపి కృష్ణ పూజ నాల్గవ పర్యాయం సందర్భంగా ఈ మహత్తర కార్యక్రమాన్ని తాము సంకల్పించామని 2024 జనవరి నుండి 2026 జనవరి వరకు ఈ యజ్ఞ కార్యక్రమం కొనసాగుతుందని భక్తులు లిఖించిన పుస్తకాలను స్వయంగా తీసుకువచ్చి స్వామికి సమర్పించి ప్రత్యేకపూజ అనంతరం ప్రసాదంగా పుస్తకంతోపాటు ఉడిపి కృష్ణుని ప్రసాదాన్ని కూడా అందజేయబడుతుందని వీటిని వారి వారి గృహాలలో పవిత్ర స్థలంలో ఉంచుకొని నిత్య పూజా చేసుకోవడంద్వారా విశేష భగవత్‌కృప తప్పక పొందగలరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంద్వారా హెూమాలు నిర్వహించడం ఎంతపుణ్యమో అంతకన్నా ఎక్కువ పుణ్యాన్ని మనం సంపాదించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమం లో జాతి, మత, కులాలకు అతీతంగా కోటి గీతా లేఖన యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రపంచవ్యాప్తంగా అందరిని భాగస్వామ్యం చేయాలన్నదే తమ పర్యాయ జీవిత లక్ష్యమ న్నారు. గీతా లేఖనంద్వారా మన జీవితంలోఅద్భుతమార్పులను గమనించగలమని వాటికి అనేక ఉదాహరణలుకూడా స్వామిజి ప్రస్తావించారు. గత మూడు పర్యాయాలలో అనేక ఆధ్యాత్మిక అభివృద్ధి కార్యక్రమాలను ఉడిపి క్షేత్రంలో చేపట్టి విజయవంతంగా పూర్తిచేయడం జరిగిందని ఆ వివరాలను పొందుపరుస్తు ప్రత్యేక పుస్తకాన్ని స్వామిజి విడుదల చేసారు. ఈ కార్యక్రమాన్ని దీక్షగా నిర్వహించాల్సిందిగా సూచిస్తు జీవితాన్ని సార్ధకత చేసుకోవాల్సిందిగా స్వామిజి కోరారు.

మాధ్వపురోహితులు యాతగిరి మధ్వేష్ మాట్లాడుతూ కోటి గీతా యజ్ఞ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించడమేకాక రానున్న యాతగిరి మధ్వ పంచాంగంలో ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ మరింతమందిని భాగస్వాములను చేయాలన్నదే తన ఆశయం అన్నారు. పంచాంగ ప్రచురణకర్త డా. యాతగిరి పరశురామ్ సహకారంతో గీతా లేఖన యజ్ఞ కార్యక్రమాన్ని మరింతగా విస్తృత పర్చేందుకు కాకినాడ మధ్వసభ కమిటీ సహకారంతోను నిర్వహించదల్చానని తెలిపారు. స్వామిజి కల్పించిన మహత్తర అవకాశాన్ని ప్రస్తావిస్తు ఇప్పటికే ఉత్తరాధి మఠాధీశులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామిజి స్వర్ణోత్సవ సమారంభంగా గీతా అభియాన్ పేరిట ప్రవచన మరియు పారాయణ కార్యక్రమానికి శ్రీకారంచుట్టి సుధా పండితులతోపాటు సామాన్యులను భాగస్వాములను చేసారన్న విషయాన్ని ప్రస్తావించారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వార్డులో "జగనన్న సురక్ష" క్యాంపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా "జగన్న సురక్ష" క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఈ రోజున విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వార్డు శాంతినగర్ సచివాలయం వద్ద "జగనన్న సురక్ష" క్యాంపు జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,జోనల్ కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ,తసీల్దార్ జయ, APD పద్మావతి,శైలజ,సీనియర్ నాయకులు బలిరెడ్డి గోవింద్, కె.చిన్నా, నరసింగరావు, యస్.రామారావు, జి.అప్పారావు,యన్.క్రిష్ణ, శ్రీను, అప్పలరెడ్డి, కె.రామారావు, ఈశ్వరరావు, స్వామి నాయుడు,యన్.ఈశ్వర రావు, దుర్గభవాని, లావణ్య, ఇతర ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది,వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

## సెప్టెంబర్ 28,29 తేదీలలో నిర్వహణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వదవిద్యాలయం అణుభౌతిక శాస్త్ర విభాగం, నేషనల్ అసోసియేషన్ ఫర్ అప్లికేషన్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అడ్ రేడియేషన్ ఇన్ ఇండస్ట్రీ (ఎన్ఏఏఆర్ఆర్ఐ- ముంబాయి) సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కలసి ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 28,29 తేదీలలో ' రీసెంట్ ట్రెండ్స్ ఆన్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ టెక్నాలజీస్' సదస్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య ఏ.డి.పి



రావు, డాక్టర్ పి.వి లక్ష్మీనారాయణ, డాక్టర్ పి.మధుసూధన రావు, డాక్టర్ ఎస్.అప్పన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపశమనం కలిగించిన వాన

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో కురిసిన వర్షంతో వేసవిని తలపిస్తున్న ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు ఉపశమనం కలిగింది.

జోరుగా కాస్తున్న ఎండలకు జోరుగా కురిసిన వర్షం ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. కురిసిన వర్షానికి పట్టణంలోని పల్లపు ప్రాంతాల్లో జలమయమయ్యాయి.

స్థానిక చోడవరం రోడ్డులోనున్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నీరు చేరుకుని వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. గవరపాలెం పార్కు సెంటర్, దిబ్బ వీధి, నీలకంఠ రావు వీధి తదితర ప్రాంతాల్లో మోకాల్లోతు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు పడ్డారు.

# ప్రముఖ బ్రిటిష్ ఆర్థిక శాస్త్రవేత్త-పేదరిక నిర్మూలనకు చేసిన ప్రపంచ పరిశోధనలో దిట్ట

## ఆచార్య మైఖేల్ లిప్టన్




ఆచార్య మైఖేల్ లిప్టన్

ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసుకొని ఎన్నో పరిశోధనాత్మక గ్రంథాలు రచించి ప్రపంచ ప్రఖ్యాతిని పొందిన మహనీయ చరిత్రుడు ఆచార్య మైఖేల్ లిప్టన్ వారి కృషి నిత్య స్మరణీయం.

ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనల ఆచార్యునిగా ప్రపంచ ఆర్థికవ్యవస్థపైన ఐదారు దశాబ్దాలకు పైగా తనదైన శైలిలో చెరగని ముద్ర వేసిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ బ్రిటిష్ ఆర్థిక శాస్త్రవేత్త మైఖేల్ లిప్టన్ ఏప్రియల్ 1వ తేదీన 2023న 86వ ఏట మరణించారు. ప్రపంచ దేశాల ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాల్లోని గ్రామాల్లో పేదరికాన్ని అంతమొందించడానికి నిరంతరం అధ్యయయనం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్ప మేధావి ప్రముఖ విద్యావేత్త. తన జీవితం అంతా కూడా వివిధ దేశాల్లోని ముఖ్యంగా ఇండియా, బంగ్లాదేశ్, బోట్సువానా, ఇథియోపియా, సుడాన్, దక్షిణాఫ్రికా పేద ప్రజల పేదరికాన్ని నిర్మూలించడానికి, ప్రపంచ వ్యాప్తంగా పేదరికాన్ని తగ్గించడానికి ఆయన చేసిన ఆలోచనలు ప్రసంగాలు, ఆసక్తికరమైన రచనలు, ప్రపంచ దేశాల ప్రజల స్థితిగతులు అధ్యయనం చేసిన తీరు ప్రపంచంలోని ఆర్థిక శాస్త్రవేత్తలను, ప్రభుత్వాలను, విధానాలను రూపకల్పన చేసినవారిని, రాజకీయ నాయకులను, అధికారులను, ప్రోగ్రామ్‌లను అమలుచేసే వారిని, పరిశోధకులను, విద్యార్థులను, విద్యావేత్తలను, మేధావులను ఉత్తేజ పరుస్తున్నాయి. నాటి తరం నుండి నేటి తరం వరకు ఆలోచనల్ని రేకెత్తించిన అనునిత్యము పరిశోధనలు గావించిన ఆచార్యులు వారు. ఆయన దగ్గర 90వ దశకంలో పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన నేను ఆయనకు నివాళలు అర్పించడం నా బాధ్యత. ఆయన పరిశోధనల్లో ఆయన నెలకొల్పిన 'పావర్టీ రీసెర్చ్ సెల్' లో రీసెర్చ్ అసిస్టెంట్‌గా కూడా నన్ను పరిచయం చేశారు.

ఆయన పరిశోధనలు మొత్తం దేశాలలోని ప్రజల అభివృద్ధికి సంబంధించిన అధ్యాయాల మీద దృష్టి సారించడం జరిగింది. ప్రత్యేకించి గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనపై కేంద్రీకరించబడింది. భారతదేశంలో 'కవడ' మహారాష్ట్రలోని గ్రామంలో 1965-1966 మధ్య ఆయన పరిశోధనలు మొదలయ్యాయి. లిప్టన్ అక్స్‌ఫర్డ్‌లో ఆస్ట్రియాలో పుట్టిన బ్రిటిష్ ఆర్థికవేత్త పాల్ స్ట్రీటెన్ ప్రభావంతో అలాగే స్వీడెన్ ఆర్థికవేత్త అయిన గున్నార్ మిర్ధాల్ వ్రాసిన 'ఏషియన్ డ్రామా-యాన్ ఎంక్వైరీ ఇన్ టుది పావర్టీ ఆప్షన్స్'. 1968వ సంవత్సరంలో ఆయన చేసిన పరిశోధనల ప్రభావంతో లిప్టన్ ఆ గ్రామంలో పరిశోధనలు ప్రారంభించారు. గున్నార్ మిర్ధాల్ భాగస్వామ్యంతో 'ది థీరీ ఆఫ్ ఆప్టిమైజింగ్ పెజంట్' 1968వ సంవత్సరంలో పరిశోధనా పత్రం రాసి, చిన్న, పేద, సన్నకారు రైతులు వెనుకబడి ఉండి, సాంప్రదాయవాదులుగా ఉండడానికి కారణమైన అప్పటివరకు అమల్లో ఉన్న ప్రమేయాలను లిప్టన్ ఛాలెంజ్ చేయడం జరిగింది. లిప్టన్ అభిప్రాయంలో పేద రైతులు హేతుబద్ధమైన తెలివితేటలతో ప్రవర్తించి, వారికున్న వనరులను సమర్థవంతంగా ఇంటెన్సివ్‌గా ధనిక రైతుల కంటే కూడా సమర్థవంతంగా నిర్వహించగలిగి, వినియోగించుతారు. అప్పటివరకు అమల్లో వున్న అభిప్రాయాలు, ఉద్దేశాలు అమెరికా ఆర్థికవేత్త అయిన 'థియోడర్ షుల్జ్' థీరీని ఆధారం చేసుకొని ప్రమేయాలుండేవి. షుల్జ్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ దేశాల్లో రైతులు స్వార్థం కలిగినవారు అయివుండి, పేద రైతులుగా మిగిలిపోయారు. లిప్టన్ రచనలు సారం:ఈ పేద సన్నకారు రైతులు కొత్త వరి వంగడాలను ఉపయోగించడానికి (20వ శతాబ్ధి మధ్యలో హరిత విప్లవం వచ్చిన తొలినాళ్ళలో) పెద్దగా ఆసక్తి కనబర్చేవారు కాదు. ఎందుకంటే పంట బాగా పండకుండా ఉండే ప్రమాదం, భయం ఎక్కువగా ఉండేది. అందుకు కారణం పేదరికం/ఆకలి ప్రజల్లో అధికంగా ఉండటం ప్రధాన కారణం. తరువాత ఈ పంటలు తరం వారు ఎరువుల వాడకం, పురుగుల మందు వాడకం అవన్నీ కూడా ప్రమాదంతో కూడుకున్నవి అని భావించినప్పటికీ ఆ పంట తగ్గకుండా ఉండడానికి ఉపయోగపడేవే అని గుర్తించారు. పేద రైతులు ఈ పంటల్ని దత్తత తీసుకుని కొత్త వరి వంగడాలను వేయడం ద్వారా టెక్నాలజీతో అంతర్లీనమై చక్కటి అనుబంధం ఏర్పడింది.

లిప్టన్ అప్పటి వరకు అమల్లో ఉన్న అభిప్రాయాన్ని పేద రైతులు వారంతా ఎందుకూ పనికిరాని వారు అనే వాదనను త్రోసిపుచ్చారు. లిప్టన్ తరువాత ఈ ఆలోచనలను తాను రాసిన పుస్తకంలో 'ది క్రైసెస్ ఆఫ్ ఇండియన్ ప్లానింగ్'




1969వ సంవత్సరంలో పాల్ స్ట్రీటెన్‌తో కలిసి వ్రాసిన ఆ పుస్తకంలో అభిప్రాయపడ్డారు. లిప్టన్ పరిశోధనల ద్వారా తన అభిప్రాయంలో ఛాలెంజ్ అయిన అభివృద్ధి అనేది వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి లింకు ద్వారా మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు.


1977వ సంవత్సరంలో ఆయన రాసిన మరొక ప్రసిద్ధ పుస్తకం 'వై పూర్ పీపుల్ స్టే పూర్ అర్బన్ బయాస్ మరియు ప్రపంచ అభివృద్ధి' అనే పుస్తకంలో విధాన రూపకల్పన దార్ల ప్రవర్తన, పట్టణాల్లో ఉన్న సంపన్నులు గ్రామీణ పేద ప్రజల పట్ల వ్యతిరేకత చూపుతూ, వివక్షతా భావంతో చూడడాన్ని ఆయన అధ్యయనం చేశారు. ఆ వివక్షతను రూపుమాపగలిగితే గ్రామాల్లో పేదరికం తగ్గుతుందని నిరూపించారు. 1988వ సంవత్సరంలో ఇంకో రచయిత అయిన 'ఇమ్మాన్యుయేల్ డీకాట్' ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన ఆయనతో కలిసి రాసిన పుస్తకంలో 'వ్యవసాయం-ఆరోగ్యం' పౌష్టికాహారంలో వాటి మధ్య వున్న సంబంధాన్ని వెలికితీయడం జరిగింది. లిప్టన్ ప్రభుత్వ, స్వచ్ఛంధ సంస్థలతో పనిచేస్తూ అనేక దేశాలకు సలహాదారునిగా ఉంటూ, విలువైన సలహాలు, సహకారం అందించారు. ప్రపంచ బ్యాంకుకు కూడా సలహాదారుగా పనిచేశారు. ప్రపంచ దేశాలకు అత్యంత ముఖ్యమైన అంశమైన పేదరికాన్ని అధ్యయనం చేసి, అనేక అద్భుతమైన సలహాలు అందించి, పేదరికాన్ని నిర్మూలించడంలో భాగస్వామ్యమయ్యారు.

ఆయన వ్రాసిన మరొక 'కొత్త విత్తనాలు-పేద ప్రజలు' అనే పుస్తకాన్ని 1987వ సంవత్సరంలో రాశారు. ఆ పుస్తకంలో ప్రధాన అంశమైన పేదరికాన్ని ప్రారంభంలో అధ్యయనం చేసి, వ్యవసాయం అంశంతో కలిపి రాయడం జరిగింది. తరువాత అధ్యయనంలో వ్యవసాయంలో సాంతికతను ఉపయోగించి కొన్ని జోక్యాల ద్వారా జెనిటిక్ ఇంజనీరింగ్‌ను కూడా అధ్యయనం చేశారు. 2001వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితికి మొదటి గ్రామీణ పేదరికం రిపోర్టును అంతర్జాతీయ నిధి, వ్యవసాయాభివృద్ధి సంస్థకు సమర్పించారు. ఆయన దక్షిణాఫ్రికాలో ప్రతిపాదించిన భూసంస్కరణలు చారిత్రాత్మకంగా ఏర్పడిన అసమతౌల్యాలను, మార్కెట్ ఆధారిత అప్రోచస్ ద్వారా పరిష్కరించబడ్డాయి. ఆయన అకడమిక్ రీసెర్చ్‌తో పాటు చెస్ ఆటలో కూడా పట్టు సాధించారు.ఈ ఏరియాలో కూడా అనేక పుస్తకాలు రాయడం జరిగింది. ఆయన సండే సిటిజన్ ప్రోబ్లమ్స్ సెక్షన్‌కి & కరస్పాండెంట్ చెస్‌కి సంపాదకునిగా కూడా పని చేశారు. బ్రిటీష్ చెస్ ప్రోబ్లమ్‌లో సొసైటీకి అధ్యక్షునిగా 2000-2002 మధ్యకాలంలో పనిచేశారు.

**ఆయన చేసిన రచనలు:-**

1) వై పూర్ పీపుల్ స్టే పూర్:అర్బన్ బయాస్ అండ్ వరల్డ్ డెవలప్‌మెంట్ (1977-1988), 2) న్యూ సీడ్స్ & పూర్ పీపుల్ (విత్ రిచర్డ్ లాంగ్ హర్స్ట్) (1989), 3) డస్ ఎయిడ్ వర్క్ ఇన్ ఇండియా విత్ జాన్ టాయ్-(1991), 4) సక్సెస్ ఇన్ యాంటీ పోవర్టీ (1998-2001), 5) లాండ్ రీఫార్మ్స్ ఇన్ డెవలపింగ్ కంట్రీస్ - ప్రోపర్టీ రైట్స్ & ప్రోపర్టీ రాంగ్స్ (2009) మొదలైన పుస్తకాలు ముద్రించారు. అవన్నీ కూడా బహుళ ప్రాచుర్యంలో ఉండటం విశేషం.


ఈయన దక్షిణాఫ్రికా చరిత్ర రచయిత్రి రాజనీతి ఆర్థిక శాస్త్రవేత్త శ్రీమతి మర్ల్ లిప్టన్ 1966వ సంవత్సరంలో వివాహం చేసుకున్నారు. ఆమె కూడా గత సంవత్సరం చివర్లో మరణించారు. వారిరువురికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. లిప్టన్‌కు సాంప్రదాయ సంగీతం అన్నా, పద్య భాగం అన్నా చాలా మక్కువ. లిప్టన్ ఫిబ్రవరి 13వ తేదీన 1937వ సంవత్సరంలో హెలిన్ మరియు లెస్‌ల లిప్టన్‌లకు జన్మించారు. వీరి తల్లిదండ్రులు జర్మన్ జూయిష్ తెగకు చెందినవారు. ఈయన ఆక్స్‌ఫర్డ్ బాలియోల్ కాలేజీలో ఫిలాసఫీ, రాజనీతి శాస్త్రం, ఆర్థికశాస్త్రం డిగ్రీ కొరకు అధ్యయనం చేశారు. అప్పుడే అర్థశాస్త్రంలో యూనివర్శిటీలో బహుమతి పొందారు. తరువాత మస్సా చెసెట్స్‌లో లిప్టన్ 1967వ సంవత్సరంలో ససెక్స్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్(×ఋా)లో ప్రొఫెసర్ రాయల్ అయ్యారు. దాదాపు 30 సంవత్సరాలకు పైగా ససెక్స్ విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహించారు. ఆ విశ్వవిద్యాలయంలో 1994వ సంవత్సరంలో పావర్టీ రీసెర్చ్ యూనిట్‌ని నెలకొల్పారు. ఆయన 2006వ సంవత్సరంలో




బ్రిటీష్ అకాడమీకి ఎన్నుకోబడ్డారు. 2012వ సంవత్సరంలో లియోన్ టిఫ్ బహుమతిని పొందారు. సెంట్ జార్జ్ (సియో రాజ్) అంతర్జాతీయ అభివృద్ధికి ఆయన చేసిన కృషికి గౌరవం లభించింది. 1967 నుండి 1994 వరకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్‌లో పనిచేశారు. తరువాత యూనివర్శిటీ ఆఫ్ ససెక్స్‌లో పావర్టీ రీసెర్చ్ యూనిట్‌లో రీసెర్చ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు.

అర్థశాస్త్రంలో మంచి పట్టు ఉన్న పరిశోధకునిగా నిరంతరం పేద దేశాల్లోని పేద ప్రజల సమాజం గురించి ఆలోచించి, రచనలు చేసే మంచి హృదయం ఉన్న ఆలోచనాపరుడు, యావత్తు ప్రపంచం కొనియాడుతున్న ఆర్థికవేత్త. లిప్టన్ బడుగు దేశాల్లోని పేద ప్రజల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.

ఆయన చేసిన పరిశోధనలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పేదరిక నిర్మూలన, వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల ప్రాముఖ్యత, ఉపాధి కల్పన, గ్రామీణ అభివృద్ధి, భూసంస్కరణలు, ఆహార భద్రత, స్త్రీల అభ్యున్నతి మొదలైన అంశాల చుట్టూ తిరిగాయి. ఆయన అర్థశాస్త్రంలో చేసిన పరిశోధనలు ప్రపంచ దేశాల అభివృద్దే ధ్యేయంగా సాగాయి. సమాజం పట్ల ఆయన చేసిన నిశిత పరిశీలన, వ్రాసిన పుస్తకాలు, చేసిన ప్రసంగాలు నేటితరం వారికి ఎంతో స్ఫూర్తినిచ్చాయి అనడంలో అతిశయోక్తి లేదు. ఆయన పరిశోధనా పటిమ నేటి యువతకు ఆదర్శం. వారి అస్తమయం ఆర్థికశాస్త్ర రంగానికి తీరని లోటు.



- ఆచార్య యం. ప్రసాదరావు
యం.ఎ.,బి.యల్.,పి.హెచ్‌డి. (ససెక్స్,యు.కె)

- ఆచార్య యం. ప్రసాదరావు
యం.ఏ.,బి.యల్.,పి.హెచ్‌డి.(ససెక్స్,యు.కె)
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ &
విశ్రాంతాచార్యులు
ఆంధ్ర విశ్వ కళాపరిషత్,
విశాఖపట్నం-530003.
Email:mecharlapr@yahoo.com
Cell: 9848608321.

# పేపర్ బ్యాగ్‌లను ప్రోత్సహించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పేపర్ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ అన్నారు. బుధవారం ప్రపంచ పేపర్ బ్యాగ్ డేని పురస్కరించుకుని ఏయూ వీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణహితంగా నడచుకోవాలని సూచించారు. విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పేపర్ బ్యాగ్‌లను ప్రదర్శించారు. కళాత్మకంగా విద్యార్థులు వీటిని తీర్చిదిద్దిన విధానాన్ని ఎం.పి అభినందించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రీసైకిల్ చేయడానికి ఉపయుక్తంగా ఉండే కాగితం సంచులను వినియోగించాలనే సందేశాన్ని యువతతో సమాజంలోనికి తీసుకువెళ్లాలన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, టి.శోభశ్రీ, విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, డాక్టర్ నాగరాజ కుమారి, బోధన సిబ్బంది, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన పిల్లల హక్కులపై బాలల కమిషన్ సమీక్ష సమావేశం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన పిల్లల హక్కుల పరిరక్షణ,వారి సంక్షేమానికి అధికారులు చేపడుతున్న చర్యలపై బక్కన్న పాలేంలోని టిసిపిసి సెంటర్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో సీతారాం విభిన్న ప్రతిభావంతుల శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.మాధవి నుండి,అధికారులనుండి జిల్లాలో 18 ఏళ్ల లోపు విభిన్న ప్రతిభావంతులైన పిల్లలు ఎంతమంది ఉన్నారు,వారిని ఎన్ని రకాలుగా గుర్తించారు,ప్రభుత్వం అందిస్తున్న పించన్లు సంఖ్య ఎంత,వీటిపై జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు వివరాలుతో కూడిన రికార్డులుపై అడిగి తెలుసుకున్నారు,విశాఖ జిల్లాలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అంధత్వం,చెవుడు,ఆర్థోపెడిక్ ఇబ్బందులు గల పిల్లల కోసం జిల్లాలో ఎన్ని పాఠశాలలున్నాయి, ప్రభుత్వ,ఎన్జీఓ సంస్థల సారధ్యంలో గల పాఠశాలల వివరాలు, విద్యార్థుల సంఖ్యకు సంభందించిన వివరాలపై ఆరా తీశారు,ఉచిత విద్యా నిర్భంద హక్కు చట్టం 12(1)(c) ప్రకారం ప్రత్యేక అవసర ప్రాధాన్యత కల్పన విద్యార్థులుగా జిల్లాలో ఎంతమంది విద్యార్థులను ఏ పాఠశాలల్లో చేర్పించారు,వీళ్లకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి ఫీజులు భరిస్తున్నందున ఆయా స్కూళ్ల వివరాలు,ఫీజులు రసీదులుపై ఆరా తీశారు.

ప్రత్యేక ప్రాధాన్యత అవస రాలుగల్గి వివిధ మానసిక ఇబ్బందులతో ఉండే పిల్లల పరిపక్వత,మెరుగు పర్చేందుకు శాఖా పరంగా ఎటువంటి చర్యలు చేపడుతున్నారో ఆధారాలతో కూడిన వివరాలు తెలుసుకున్నారు. పుట్టుకతో వచ్చే వివిధ రకాల దివ్యాంగ పిల్లల అభివృద్ధికి,సంక్షేమానికి ఎటు చ్వంటి చర్యలు చేపట్టారు,వారి వివరాలు పై ఆరాతీశారు,కేంద్ర ప్రభుత్వం నూరు శాతం నిధులతో జిల్లాలో నియమించిన స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఎంతమంది,ఎక్కడ ఉన్నారు. జిల్లాలో ఉన్న పాఠశాలల్లో ఈ విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ర్యాంప్ లు,ప్రత్యేక మెరుగు దొడ్లు,ప్రత్యేక ఉపకరణాలు తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు,ఎన్జీఓ సంస్థలకు ప్రభుత్వం నుండి అందుతున్న సహాయ సహకారాలుపైన ఆరా తీశారు.

ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు సీతారాం మాట్లాడుతూ సమీక్షలో పిల్లల సంక్షేమం,హక్కులతో ముడి పడి ఉన్న అనేక సమస్యలు,ప్రాధాన్యతలు గుర్తించామని అన్నారు,పరిష్కారానికి కమిషన్ చైర్ పర్సన్ కె.అప్పారావు సారథ్యంలో రాష్ట్ర ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు సిఫారసులు,ఆదేశాలు జారీచేయనున్నట్టు చెప్పారు.

జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జే.మాధవి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమగ్ర సమీక్షలో గుర్తించిన అంశాలు, ఆదేశాలు, సూచనలు మేరకు వీటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సారథ్యంలో రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు చేపడతామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్.రాధ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సత్యన్నారాయణ, సి.డి.పి. ఒ.ఎం. శ్రీదేవి,సూపర్ వైజర్ లు బి.సరిత, ఎ.లక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, ఐ.సి.పి.ఎస్.ప్రతినిధి ఎ.ఆనంద్,ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 103 రైతు బజార్లలో సబ్సిడీపై టమాటా అమ్మకాలు..!



టమాటా ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. పెరిగిన టమాటా ధరలు దళారులకు కాసులు కురిపిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా పంట తగ్గిపోవడం ఈ ధరలకు కారణంగా చెబుతున్నారు. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం నేరుగా ఈ సమస్య పైన ఫోకస్ చేసింది. సబ్సిడీ ధరల పైన టమాటా అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 103 రైతు బజార్లలో సబ్సిడీ ధరలకు టమాటా అందిస్తోంది. మంత్రి కాకాని దీని పైన ప్రకటన చేసారు.

అధిక ధరలు ఉన్నంత వరకు సబ్సిడీపై టమాటా అందిస్తామని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. టమాటా ధర తక్కువైనా..ఎక్కువైనా రైతులను, వినియోగదారులను ఆదుకుంటామమని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 103 రైతు బజార్లలో సబ్సిడీ టమాటా ఇస్తున్నామని వెల్లడించారు. వినియోగదారులకు జరుగుతున్నా మేలును పక్కదారి పట్టించాలన్నదే టీడీపీ ప్రయత్నమని మండిపడ్డారు. ఇప్పటి వరకు టీడీపీ ఎన్ని టన్నుల టమాటాలు ఇచ్చింది ప్రశ్నించారు. పబ్లిసిటీ కోసం 10 కేజీలు అమ్మి ఫొటోలకు ఫోజులిస్తే సరిపోదన్నారు. బజారులో వినియోగదారులతో మంత్రి మాట్లాడారు. సబ్సిడీపై అందిస్తున్న టమాటా కౌంటర్‌ను మంత్రి పరిశీలించారు.

రోజుకు 65 నుంచి 70 టన్నుల వరకు రైతు బజార్ల ద్వారా టమాటా అందిస్తున్నామని మంత్రి కాకాని వివరించారు. దేశ వ్యాప్తంగా పంట తగ్గిపోవడం ఈ ధరలకు కారణంగా మంత్రి పేర్కొన్నారు. టమాటా నేలపాలైనా, కొండెక్కినా.. రైతులను వినియోగదారులను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు రంగంలోకి దిగారు. తమ నియోకజవర్గాల్లో రైతు బజార్లలో ఎమ్మెల్యేలు దగ్గర ఉండి సబ్సిడీ ధరల పైన టమాటా విక్రయాలను పర్యవేక్షిస్తున్నారు. ఆధార్ కార్డు తో ఈ సబ్సిడీ అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఒక్కో కుటుంబానికి ప్రస్తుతం ఒక్కో కేజీ చొప్పున రైతు బజార్లలో టమాటాలు అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని కౌంటర్లు పెంచుతామని ప్రభుత్వం చెబుతోంది.

# సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వం తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి ఎంపీపీ గోర్లి సూరిబాబు కోరారు. బుధవారం మండలం లోగల పిసినికాడ, రేబాక గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమాలలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలోఎంపీపీ చేతుల మీదుగా లబ్ధిదారులకి ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి కే ధర్మారావు, సర్పంచ్ యల్లపు వెంకట రమేష్, ఎంపీటీసీ మొల్లేటి హైమా శివాజీ ,వార్డు మెంబర్లు ,సచివాలయ కన్వీనర్లు ,గృహసారథులు ,వాలంటీర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బుద్ధవరపు సేవలు చిరస్మరణీయులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బుద్ధవరపు నారాయణ మూర్తి పంతులు విశాఖపట్నం నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు.

బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో బుద్ధవరపు నారాయణ మూర్తి పంతులు 5వ తరం వారసులు మేయర్ ఛాంబర్ లో మేయర్ ను కలిసి సాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 1901 లో విశాఖపట్నం మున్సిపాలిటీకి బుద్ధవరపు నారాయణమూర్తి పంతులు చైర్మన్ గా పని చేశారని, ఆయన కాలంలో విశాఖ నగరం అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా ఆనాడు ఉన్న పరిస్థితులలో రోడ్లు కాలువలు, వీధి దీపాలు ఏర్పాటుతో పాటు ప్రజలకు కావలసిన తాగునీరు అందించేందుకు కృషి చేశారని కొనియాడారు.

ఈ సందర్భంగా బుద్ధవరపు నారాయణమూర్తి పంతులు ఐదోతరం వారసులు మాట్లాడుతూ పంతులుగారు జ్ఞాపకార్థం ఆయన ఫోటో జీవీఎంసీ కౌన్సిల్ హాల్లో పెట్టినందుకు మేయర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, తద్వారా ఆయన కీర్తి తరతరాలు గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు డాల్ఫిన్ డయోగ్నసిస్ సేవలు అభినందనీయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జర్నలిస్టులు వారి యొక్క ఆరోగ్యసమస్యలను పట్టించుకోకుండా వార్తలను వెలుగులోకి తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తారని, వారి యొక్క ఆరోగ్య సమస్యల గురించి ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించిన డాల్ఫిన్ డయోగ్నసిస్ సంస్థ అధినేత డాక్టర్ వి.సురేష్, డాక్టర్ లక్ష్మి ప్రసున్న లను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ నిరంతరం వార్తలను ప్రజలకు చేరవేసే కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు తీవ్రమైన ఒత్తిడితో పాటు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటు ఉంటారని, వారికి జిల్లా యంత్రాంగం కోరిక మేరకు డాల్ఫిన్ డయోగ్నసిస్ సంస్థ ఉచితంగా వైద్య పరీక్షలు చేసేందుకు అంగీకరించిందన్నారు. ఇందులో భాగంగా గత నెల 10వతేదిన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య, శాఖా మాత్యులు శ్రీమతి విడదల రజని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో గల జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.

డాల్ఫిన్ డయోగ్నసిస్ అదినేత డాక్టర్ వి.సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ప్రోత్సహంతో జూన్ 10వ తేదిన తమ కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య, శాఖా మాత్యులు శ్రీమతి విడదల రజిని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. సుమారు 150 మంది వరకు అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ఈ హెల్త్ చెకప్ క్యాంపునందు బ్లడ్ కౌంటు(సిబిసి), థైరాయిడ్ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటిక్ టెస్టింగ్ , లిఫిడ్ ప్రొఫైల్, యూరిన్ ఎనాలసిస్, రెనాల్ ప్రొఫైల్, ఇ.సి.సి.జి., చెస్ట్ ఎక్సరే , అల్ట్రాసౌండ్ స్కానింగ్ తదితర పరీక్షలను ఉగితంగా నిర్వహించి సంబంధిత రిపోర్టులను జర్నలిస్టులకు అందజేయడం జరిగిందన్నారు.

# హైదరాబాద్ విమోచనోద్యమ సమరయోధులు హీరాలాల్ మోరియా

హీరాలాల్ మోరియా పత్రికా రచయిత, నవలా రచయిత, సమరయోధుడు.

జూలై 13, 1924 న ఖమ్మంలో జన్మించారు. మోరియా పూర్వికులెప్పుడో ఉత్తరాది నుండి వచ్చి ఖమ్మంలో స్థిరపడినారు. మోరియా తండ్రిగారు కలప వర్తకులైనా సాహిత్యాభిరుచి కలిగినవారు. ఖమ్మంలో పుట్టి పెరిగిన హీరాలాల్ మోరియా ఏడవ తరగతి వరకు ఖమ్మం ఉన్నత పాఠశాలలో చదివారు. వందేమాతరం ఉద్యమం సందర్భంగా ఉన్నత పాఠశాల నుంచి 'రెస్టికేట్ చేయగా హైదరాబాదులోని కేశవ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో చేరి మెట్రిక్ పూర్తిచేశారు. చదువుకునే రోజులనుండే సాహిత్యం పట్ల అభిరుచి కల్గిన మోరియా దాశరథి, కవి రాజమూర్తి లాంటి వాళ్ళ స్నేహం వారి అభిలాషను పెంచగలిగింది. మాతృభాష మరాఠి అయినప్పటికీ తెలంగాణలో అప్పుడు ఉర్దూ ప్రధాన భాషగా ఉండడం వలన ఉర్దూలో ఎనలేని పాండిత్యం సంపాదించారు. స్వయంకృషిలో ఆంగ్లబాషలో కూడా మంచి పట్టును సాధించారు.

నిజాం ప్రభుత్వ వ్యతిరేక పోరాటం రోజుల్లో ముఖ్యంగా రజాకార్ల దురంతాలను శక్తివంతంగా ప్రతిఘటించిన స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం ఆరంభదినాల్లోనే అనగా మోరియా ఇరవై సంవత్సరాల వయసులోనే స్టేట్ కాంగ్రెస్ ఆదేశం ప్రకారం ఖమ్మం జిల్లాలో మొదటి సారిగా సత్యాగ్రహం చేసి జైలు పాలయ్యారు. మోరియా చక్కటి ఉపన్యాసకుడు. ఆనాటి హైదరాబాద్ సంస్థాన విమోచనోద్యమంలో మోరియా ఉపన్యాసం ఎక్కడ వున్నా ప్రజలు తండోపతండాలుగా, ప్రభుత్వ నిషేధాజ్ఞలను సైతం లెక్కచేయకుండా గుమిగూడుతుండేవారు. తన ఉపన్యాసాలలో నైజాం నవాబు నిరంకుశ పరిపాలనను గురించి, ఆయనకు తొత్తులైన జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు, జమిందార్ల గురించి- వారి దోపిడి విధానాలను వివరిస్తూ ప్రపంచంలో వస్తున్న మార్పుల గురించి, ప్రజాస్వామ్య వ్యవస్థ గురించి అరటిపండు వొలిచినట్టు వివరించేవారు. నిజాం ప్రభువు దుష్ట పరిపాలన ప్రజాబలం ముందు ఆగదని ప్రాచ్య పాశ్చాత్య దేశాలలో జరిగిన ప్రజా పోరాటాల్లో ప్రభువులు ఏవిధంగా పతనమై పోయిందీ, ప్రజలు ఎలా గెలిచారో వివరించి చెబుతూ వుండేవారు. వీరు ఉపన్యాసాలతో విద్యార్థులను, కార్యకర్తలను ప్రజలను ఉత్తేజితులను చేసేవారు. మోరియా కాంగ్రెస్‌వాది కావడంతో గాంధీ మార్గం - అహింసా పద్ధతులలోనే తన పోరాటాన్ని వ్యక్తం చేసేవారు. మోరియా రాజకీయ గురువు, తెలంగాణా వీరకేసరి సర్దార్ జమలాపురం కేశవరావు గారితో నిర్విరామంగా ఉద్యమ కార్యక్రమాలలో తలమునకలుగా వుండి కూడా అంతర్ముఖంగా ఆలోచిస్తూ ఏదో ఒక కథో, కవితో నైజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా అల్లుతూ వుండేవారు. పత్రికలకు పంపుతూ వుండేవారు. మోరియా, సర్దార్ కేశవరావుతో కలిసి మధిరలో సత్యాగ్రహం చేసి అరెస్టు అయి వరంగల్లు సెంట్రల్ జైలులో నిర్బంధించబడ్డారు. తర్వాత సంవత్సరం పాటు నిజామాబాద్ సెంట్రల్ జైలులో అనేక కష్టాలనుభవించారు. జైలు సౌకర్యాల మెరుగుకోసం, ఖైదీల హక్కుల కోసం కూడా సత్యాగ్రహం చేశారు. 1938లో కాంగ్రెస్ పార్టీలో చేరి 1939లో యువజన కాంగ్రెస్‌ను స్థాపించి దాని వ్యవస్థాపక కార్యదర్శిగానూ, అధ్యక్షుడు గానూ వ్యవహరించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. 1947-48కాలంలో హైదరాబాదు విమోచనోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1948 అక్టోబరు వరకు వరంగల్ జైలులో శిక్ష అనుభవించారు. 1960లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులైనారు. 1964లో విధాన మండలికి ఎన్నికయ్యారు. సమరయోధుడిగా ఇతను చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వంచే తామ్రపత్రం పొందారు.

ఖమ్మం జిల్లాలో హిందీ, ఉర్దూ, తెలుగు భాషల అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. అంజుమన్ తరఖి? ఉర్దూ, అంజుమన్ తహఫుజ్ ఉర్దూ సంస్థలను స్థాపించడంతో పాటు రాష్ట్రంలో ఉర్దూ ద్వితీయ భాష గుర్తింపుకై ఎంతో కృషి చేశారు. ఖమ్మం జిల్లాలో పెక్కు పత్రికలకు విలేకరిగా



పనిచేసిన మోరియా, కొలిపాక మధుసూదన రావు గారితో కలిసి ఒక సంవత్సరం పాటు మా భూమి పత్రికను నడిపారు. ఖమ్మం జిల్లా రచయితల సంఘాన్ని స్థాపించి ఆ సంస్థ తరపున యాభై గ్రంథాలను ప్రచురించడం కూడా అపూర్వమే. దీనితో పాటు లలిత కళల అభివృద్ధి కోసం 'భారతీయ కళాపరిషత్తు"ను కూడా స్థాపించారు. మోరియా దాదాపు పది సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి సభ్యులుగా వుండి, సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. అదేవిధంగా పది సంవత్సరాల పాటు ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థకు అధ్యక్షులుగా ఉన్నారు. సాహిత్యం పట్ల %--% సాహిత్య ఉద్యమాల పట్ల ఆసక్తిగా ఉండేవారు.

ఇతని మాతృభాష తెలుగు కాకపోయినా తెలుగు భాషపై మమకారంతో రచనలు చేశారు. తెలుగుతో పాటు ఉర్దూ, హిందీ భాషలలో కూడా సుమారు 300 కథలు వ్రాశారు. వీరు దాదాపు వేయి గీతాలను రచించారు. సామాజిక స్పృతో నిండిన మోరియా కవిత్వం ప్రభోదాత్మకంగా, సాంఘిక దురాచారాలపై ఖండనగా, రాజకీయ విమర్శగా రూపుదాల్చిన విధానం కనబడుతుంది. వీటితో పాటు ప్రకృతి సౌందర్యం, మన ప్రాచీన కళాఖండాల ఔన్నత్యాన్ని తెలిపే కవితలు కూడా లేకపోలేదు. వీరి కథల సంపుటి బ్రతుకు బాటలు 1958లో దేశోద్ధారక గ్రంథమాల ప్రచురించింది. వీరి కథలు తెలుగు స్వతంత్ర, ఆంధ్రపత్రిక, గోలకొండ పత్రిక, ఆంధ్రప్రదేశ్,యువ మొదలైన పత్రికలలో ప్రచురింపబడ్డాయి.

ప్రణయ సౌధం, ఇది కదనం కదలండి, నేను భూదేవి బిడ్డను, రండి స్వాతంత్ర్య దినోత్సం జరుపుకుందాం, యువతరం మేల్కొనాలి, మిన్నేటి పొంగులు , అమృతపథం, భాగ్యమతి, చైతన్యపథం వంటి కవితా సంపుటాలు, మహాపథం (జమలాపురం కేశవరావు జీవితచరిత్ర), గుడిమెట్లు, తెగని గొలుసులు, విరగని విగ్రహాలు, జీవనది, ఎవరి కోసం వంటి నవలలు రచించారు. బ్రతుకు బాటలు, పరిష్కారం, మాయని గాయాలు, మ్రోగని కంఠాలు, వాడని పూవులు, ఏక్ మంజిల్ దో రాహే (హిందీ), మోరియాకి కహనియా (హిందీ), ధర్తీకి పుకార్ (హిందీ), పనాహె గారు (ఉర్దూ), Man Within The Man (ఇంగ్లీషు), Diamonds and Stones (ఇంగ్లీషు)

సింహగర్జన, సర్దార్ జ్ఞాపకాలు, సంఘటనలు, సర్దార్ జీ భావాలు, దశలు-దిశలు, మన విద్యారంగం, మనం మన సమస్యలు వంటి వ్యాస సంపుటాలను వెలువరించారు.

అభాగ్య కుమారి:అన్నిటికీ సంసిద్ధ, ఈ మనదేశంలో, ఉత్తరం ఎంత మార్పు తెస్తుంది?, ఎవరికథ రాయను?, కథా వశిష్టులు, జీవించాలి, త్యాగమయి కదంబ, నడిరాతిరి నల్ల మేఘాలు, నమ్మలేని నగ్నసత్యాలు, నిర్గంధ కుసుమాలు, నిర్దాక్షిణ్యం, పతనం, పొద్దుతిరుగుడు పూలు, బతుకు తెరువు - బ్రతకడం ముఖ్యం, మందిరానికి, అటూ యిటూ, మనసులూ మమతలూ, మనిషిలోని మనిషి, మాయని గాయం, మేం నలుగురం, లాభసాటి దేశభక్తి, వదిన చెప్పిందే నిజం, వాలిన కండ్లు, వికారంలో ఆకారం, సులోచనాలు, సేట్ జీ దూరదృష్టి లాంటివి కథా నిలయంలో లభ్యమౌతున్న వీరు రచించిన కథలు. వీరు అక్టోబర్ 13, 2006 లో చనిపోయారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# మంచినీటి శుద్ధి యంత్రం ప్రారంభం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వదవిద్యాలయం సైన్స్ కళాశాల హాస్టల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి యంత్రాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ బుధవారం ఉదయం ప్రారంభించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా శుద్ధమైన త్రాగునీరు అందించే విధంగా పరికరాలను విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మరమ్మత్తులు జరుగుతున్న హాస్టల్ భవనాలను రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల ప్రగతిని చీఫ్ ఇంజనీర్‌ను అడగి తెలుసుకున్నారు. పనుల నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య కె.రమేష్ బాబు, చీఫ్ ఇంజనీర్ ఆర్.శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# యువతకి క్రికెట్ కిట్‌లు అందిస్తున్న ఆదర్శనగర్ హెల్పింగ్ హ్యాండ్స్







విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 17వ వార్డు ఆదర్శనగర్ గ్రామానికి చెందిన గంగా రాము. ఆదర్శనగర్ హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో తన సొంత నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు ఆదర్శనగర్ గ్రామంలో ఉంటున్న ఎఫ్.సి.సి. క్రికెట్ టీం కి క్రికెట్ కిట్ అందించడం జరిగింది. అలానే తను ఒక డ్రైవర్ గా పనిచేస్తూ ఆదర్శనగర్ హెల్పింగ్ హ్యాండ్స్ అనే సంస్థని ఏర్పాటు చేసి. తను ఉంటున్న ఆదర్శనగర్ గ్రామంలో ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొంటూ తనకి తోచిన సహాయం చేయటం జరుగుతుంది. అందులో భాగంగా రాము గంగా మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లోని పాల్గొని ఆదర్శనగర్ గ్రామానికి ఎన్నో విజయాలు అందించాలని. మన గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరడం జరిగింది.మీరు ఏ స్థాయిలో ఉన్నా మన ఆదర్శనగర్ గ్రామాన్ని ఎన్నడూ మరవద్దని కోరడం జరిగింది. అలానే నేను చేస్తున్న ప్రతి కార్యక్రమంలోనూ నాకు తోడుగా ఉంటున్న నా భార్యకు మరియు మా ప్రేమ సంస్థ అధినేత మహా ప్రస్థానం పార్టీ అధినేత శ్రీ తోట ముకుంద గారికి నా స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

# ఓబీసీ సాధించడమే నా ధ్యేయం : బెనర్జీ



గాజువాక, (విశాఖ సమాచారమ్): శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చే విధంగా ప్రక్రియ వేగవంతం కావడానికి ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న రాజ్యసభ సభ్యులు జి. వి. ఎల్. నరసింహారావు కి అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర బెనర్జీ కృతజ్ఞతలు తెలిపారు. తాను చేస్తున్న కృషి ని వివరిస్తూ జి. వి. ఎల్. నరసింహారావు తన క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బెనర్జీ మాట్లాడారు.2009లో రాష్ట్రం లో బీసీ సాధించినప్పటికీ కేంద్ర స్థాయిలో ఓబీసీ లేకపోవడం వలన తమ కులానికి చెందిన విద్యార్థులకు, ఉద్యోగులకు, సభ్యులకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. దాదాపు పోటీ పరీక్షలు అన్నీ కేంద్ర స్థాయిలోనే జరుగుతుండడం తో ఓబీసీ లేకపోవడం వలన సీట్లు పొందడం కష్ట మవుతోందన్నారు. ఇప్పటికే ఓబీసీ విషయం పై కేంద్ర సామా జిక న్యాయం, సాధికారిత మంత్రి కి, కేంద్ర జాతీయ వెనుకబడిన తరగతుల సంఘానికి జి. వి. ఎల్. ఎన్ లేఖ రాయడం, ఎన్సిబీసీ చైర్మన్ తో మాట్లాడటం పట్ల బెనర్జీ ధన్యవాదములు తెలిపారు.

# 11వ వార్డులో 45 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని శ్రీహరి నగర్, కైలాస నగర్, గాంధీనగర్ ప్రధాన రహదారి, వేణుగోపాల స్వామి గుడి ప్రాంతాలలో సుమారు రూ. 45 లక్షల వ్యయం సిసి రోడ్లు, కాలువలు, బీటీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 11వ వార్డులో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, 30 లక్షల వ్యయంతో గాంధీనగర్ ప్రధాన రోడ్డు అలాగే వేణుగోపాల్ స్వామి గుడి వరకు సిసి కాలువల నిర్మాణానికి శ్రీహరిపురం కైలాస్ నగర్ తదితర ప్రాంతాలలో సీసీ కాలువలు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఇటు అభివృద్ధి అటు సంక్షేమ రెండు కళ్ళు వలే పరిపాలన సాగించడం జరుగుతుందని, నాటి పాదయాత్రలో ప్రజలు బాధలను ఆలకించి ఆ దశగా సంక్షేమము, అభివృద్ధి నూరు శాతం అమలు చేయడమే కాకుండా ఇంకా ఎవరైనా అర్హత ఉండి పథకాలకు అవసరమయ్యే 11 రకాల సర్టిఫికెట్లను పొందే ఎందుకు ఉచితంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.


ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సహాయం ఇంజనీర్, ఇతర జీవీఎంసీ సిబ్బంది, వార్డు సచివాలయ కార్య దర్శులు, వైఎస్ఆర్సిపి నాయ కులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

ఆహ్వానము
ప్రజ్ఞాప్రవాహ
(ఏ.పి. యూనిట్ సమాలోచన)
రాజమహేంద్రవరం.
విషయము :
ఉమ్మడి పౌరస్మృతి
(UNIFORM CIVIL CODE)
ముఖ్యవక్త :
శ్రీ గిరిధర్ మామిడి, C.A.
(జాతీయ, అంతర్జాతీయ విషయ విశ్లేషకులు)
తేది : 13-7-2023 గురువారం
సమయం : సాయంత్రం గం॥ 06.00 లకు
వేదిక : ఆహ్వానమ్ ఫంక్షన్ హాల్
హోటల్ రివర్‌బే, గోదావరి బండ్, రాజమహేంద్రవరం.
అధ్యక్షులు : డా॥ కె.మట్టారెడ్డి, ప్రొఫెసర్, నన్నయ యూనివర్శిటీ, రాజమహేంద్రవరం, President, Samalochana, Rajamahendravaram
కార్యదర్శి : డా॥ జె.పవన్‌కుమార్, M.Com., Ph.D., రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ కళాశాల

SAPTARUSHI CHARITABLE TRUST
"15-07-2023 అనగా శని త్రయోదశి రోజున ఈ రాశులవారికి శాస్త్రోక్తంగా శని దోష నివారణకై తైలాభిషేకములు నిర్వహించబడును."
( అష్టమి శని )
పునర్వసు - 4 వ పాదం
పుష్యమి - 1,2,3,4 పాదాలు
ఆశ్లేష - 1,2,3,4 పాదాలు
( అర్ధాష్టమి శని )
విశాఖ-4 వ పాదం
అనురాధ-1,2,3,4 పాదాలు
జేష్ఠ-1,2,3,4 పాదాలు
(ఏలినాటి శని)
ఉత్తరాషాఢ-1,2,3,4 పాదాలు
శ్రవణం-1,2,3,4 పాదాలు
ధనిష్ఠ, మకర, కుంభం, మీన రాశులకు
Scan & Pay
Amount : 501/-
Place : మందేశ్వరాలయం, మందపల్లి, రావులపాలెం
+91 8179163833 www.saptarushi.in
Sri Ram Nagar, Peddagolla Palem, Sabbavaram (MD), Visakhapatnam-531035.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003


తేది : 06-8-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమొనీ
9393949345, 8074541283

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయాప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం





ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, Sudhakar : 7981904385.